News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :194 | ఖమ్మం | శుక్రవారం, ఆగస్టు 30, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## సీఎం అన్నకు నోటీసులు



- హైదరాబాద్ మాదాపూర్‌లోని అమర్ సొసైటీలో తిరుపతి రెడ్డికి ఇల్లు
- అది దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందని తేల్చిన అధికారులు
- నెల రోజుల్లోగా స్వచ్ఛందంగా కూల్చివేయాలని రంగారెడ్డి కలెక్టర్ నోటీసులు
- లేదంటే తామే కూల్చివేస్తామని హెచ్చరిక
- దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు చేపట్టిన మొత్తం 204 మందికి నోటీసులు
- లిస్టులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డితో పాటు సినీ, వ్యాపార ప్రముఖులు, ఐఏఎస్, ఐపీఎస్ ఆఫీసర్లు

వివరాలు 2లో..

## సుప్రీంకోర్టుపైనే గౌరవం లేదా

- ఒక ముఖ్యమంత్రి చేయాల్సిన వ్యాఖ్యలేనా అవి?
- మేం రాజకీయ పార్టీలను సంప్రదించి ఉత్తర్వులిస్తామా?
- కవిత బెయిల్‌పై సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం
- ముఖ్యమంత్రి మాటలను తప్పుగా అన్వయించారన్న ప్రభుత్వ న్యాయవాది
- 'ఓటుకు నోటు కేసు బదిలీ'పై నిర్ణయం సోమవారానికి వాయిదా



ఓటుకు నోటు కేసుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభావం చూపే అవకాశం ఉన్నందున విచారణను ఆ రాష్ట్రం నుంచి మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయాలంటూ భారాస ఎమ్మెల్యే, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై నిర్ణయాన్ని సుప్రీంకోర్టు సోమవారానికి వాయిదా వేసింది. దీనిపై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్ర, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. విచారణను బదిలీ చేయడానికి ధర్మాసనం తొలుత నిరాకరించింది. నిష్పాక్షికతను చాటడానికి ప్రత్యేక ప్రాసిక్యూటర్‌ను నియమిస్తామని, మధ్యాహ్నం రెండు గంటలకు ఉత్తర్వులిస్తామని చెప్పి వాయిదా వేసింది. అయితే భోజన విరామానంతరం.. విచారణ అనూహ్య మలుపు తిరిగింది. దిల్లీ మద్యం కేసులో భారాస ఎమ్మెల్సీ కవితకు మంజూరైన బెయిల్‌కు సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 'ముఖ్యమంత్రి ప్రకటనలను ఈ రోజు పత్రికల్లో చదివాం. బాధ్యతాయుతమైన ముఖ్యమంత్రి చేయాల్సిన వ్యాఖ్యలేనా అవి? మేం రాజకీయపార్టీలను సంప్రదించో.. లేక రాజకీయాంశాల ఆధారంగానో ఉత్తర్వులిస్తామా? ఓటుకు నోటు కేసును మరో రాష్ట్రానికి బదిలీ చేయడానికి అదే ప్రాతిపదిక అవుతుంది. మేం రాజకీయపార్టీల గురించి, మా ఉత్తర్వులపై చేసే విమర్శల గురించి పట్టించుకోం. ఆత్మప్రబోధానుసారం, చేసిన ప్రమాణం ప్రకారం విధులు నిర్వర్తిస్తాం. అయితే కొందరు వ్యక్తుల దృక్పథం వారి తెంపరితనాన్ని ప్రతిబింబిస్తోంది.

అందువల్ల ఈ బదిలీ పిటిషన్‌పై విచారణను మేం ఇప్పుడు ముగించడంలేదు. శాసన, కార్యనిర్వాహక వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడంలేదని మేం పదేపదే చెబుతూ వస్తున్నాం. అందువల్ల అటువైపు వారి నుంచీ అదే ఆశిస్తున్నాం. సుప్రీంకోర్టు ఆదేశాలపై తలబిరుసుతనంతో వ్యాఖ్యలు చేసినందుకు మేం బుధవారం మహారాష్ట్ర ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శికి నోటీసులు జారీ చేశాం' అని జస్టిస్ బీఆర్ గవాయి ఆగ్రహంగా వ్యాఖ్యానించారు. మరో న్యాయమూర్తి జస్టిస్ కేవీ విశ్వనాథన్ మాట్లాడుతూ.. 'వ్యవస్థలను

వివరాలు 2లో..

## అంబానీని దాటేసిన అదాని

### ఇండియా హురున్ రిచ్ లిస్ట్ లో ఫస్ట్ ప్లేస్



- భారత్ లో 29% పెరిగిన బిలియనీర్ల సంఖ్య
- గతేడాది ప్రతి ఐదురోజులకో బిలియనీర్
- జాబితాలో చేరిన షారూఖ్ ఖాన్, అమితాబ్, జూహీచావ్లా తదితరులు
- వెయ్యికోట్ల కన్నాఎక్కువున్నోళ్లు 1,539 మంది
- చైనాలో బిలియనీర్లు 25శాతం డౌన్

దేశంలో అత్యంత సంపన్నుల జాబితాను హురున్ ఇండియా గురువారం(ఆగస్టు 29) విడుదల చేసింది. ఆ జాబితాలో అదానీ గ్రూప్ సంస్థల అధినేత గౌతమ్ అదానీ మొదటి స్థానంలో నిలిచారు. ఇప్పటివరకు ఈ స్థానంలో ఉన్న ముఖేశ్ అంబానీ రెండో స్థానానికి పడిపోయారు. ఆ లిస్ట్‌లో బాలీవుడ్ నటులు షారుఖ్‌ఖాన్, అమితాబ్, జూహీచావ్లా, కరణ్ జోహార్ కు జాబితాలో చోటు దక్కింది. ఈ సందర్భంగా హురున్ ఇండియా వ్యవస్థాపకులు అనస్ రెహమాన్

వివరాలు 2లో..

## మూడు రోజులు అతి భారీ వర్షాలు

### బంగాళాఖాతంలో అల్పపీడనం..
### రేపు వాయుగుండంగా మారే అవకాశం



రాష్ట్రంలో 4 నుంచి 11 జిల్లాల్లో మూడు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ జిల్లాలకు ఆరెంజ్ రంగు హెచ్చరికలు జారీ చేసింది. మిగిలిన జిల్లాలకు పసుపు రంగు(ఓ మోస్తరు వర్షం) హెచ్చరికలు జారీ చేసింది. తూర్పు, మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడి శుక్రవారం వాయవ్యంలో కేంద్రీకృతం అయ్యే అవకాశాలు ఉన్నాయని వివరించింది. శనివారం నాటికి ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా వైపు కదిలే క్రమంలో బలపడి వాయుగుండంగా మారవచ్చని తెలిపింది.

భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే జిల్లాలు

30.8.2024: ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల.

31.8.2024: జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ.

1.9.2024: నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, మెదక్, కామారెడ్డి.

## వైసీపీకి, రాజ్యసభ సభ్యత్వానికి మోపిదేవి, బీద మస్తాన్ రావు రాజీనామా

- ఏక కాలంలో ఎంపీ పదవికి, వైసీపీ పార్టీకి రాజీనామా
- మరో ఎంపీ బీద మస్తాన్ రావుతో కలిసి రాజ్యసభ ఛైర్మన్ కు లేఖ అందజేత
- టీడీపీలో చేరబోతున్నట్లు వెల్లడించిన మోపిదేవి

వివరాలు 2లో..

వైసీపీ సీనియర్ నేత, ఏపీ మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి కూడా ఆయన రిజైన్ చేశారు. ఆయనతో పాటు మరో ఎంపీ బీద మస్తాన్ రావు కూడా



## వైసీపీ మునిగిపోయిన నావ.. జగన్ చేతులారా చేసుకున్నాడు

- టీడీపీ గేట్లు ఎత్తేస్తే వైసీపీ ఖాళీ అవుతుందన్న గంటా
- మిగిలిన ఎంపీలు, ఎమ్మెల్యేలు కూడా వైసీపీని వీడుతారని వ్యాఖ్య
- ఇప్పటికీ జగన్ లో మార్పు లేదని విమర్శ

వివరాలు 2లో..



## హైదరాబాద్ ఇమేజ్‌ను పెంచేలా గణేశ్‌ఉత్సవాలు



- అనుమతులు తీసుకున్నమండపాలకు ఉచిత విద్యుత్
- అధికారులు, మండప నిర్వాహకులు సమన్వయంతో సాగాలి
- గణేశ్ ఉత్సవాలపై సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ ఇమేజ్‌ను పెంచేలా గణేశ్ ఉత్సవాలు నిర్వహించాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉత్సవ కమిటీలు, మండప నిర్వాహకులు, ప్రభుత్వ

వివరాలు 2లో..

## ఫాంహౌస్ లో తీవ్ర భావోద్వేగం...

### కవితను ఆప్యాయంగా హత్తుకున్న కేసీఆర్

- బెయిల్ పై తీహార్ జైలు నుంచి బయటకు వచ్చిన కవిత
- ఫాంహౌస్ లో తండ్రి పాదాలకు నమస్కరించిన కవిత
- కవిత రాకతో కోలాహలంగా ఫాంహౌస్

ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పై జైలు నుంచి బయటకు వచ్చారు. దాదాపు ఐదున్నర నెలల పాటు ఆమె ఢిల్లీలోని తీహార్ జైల్లో గడిపారు. నిన్ననే హైదరాబాద్ కు చేరుకున్న కవిత

వివరాలు 2లో..



## పెట్టుబడిదారులు రాష్ట్రానికి మళ్లీ వస్తున్నారు

- లక్ష కోట్లు పెట్టుబడి పెట్టేందుకు గతంలోనే అదానీని ఒప్పించాం: నారా లోకేశ్
- చంద్రబాబు అంటేనే ఒక బ్రాండ్ అన్న లోకేశ్
- ఏపీకి మళ్లీ పెట్టుబడిదారులు వస్తున్నారని వ్యాఖ్య
- వైసీపీ పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా భూములను ఆక్రమించారని విమర్శ



ఏపీలో ప్రజా పాలన వచ్చిందని పారిశ్రామికవేత్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని మంత్రి నారా లోకేశ్ అన్నారు. చంద్రబాబు అంటేనే ఒక బ్రాండ్ అని... ఆయన సీఎం అయిన తర్వాత రాష్ట్రానికి మళ్లీ పెట్టుబడిదారులు వస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో రూ. లక్ష కోట్లు పెట్టుబడి పెట్టేందుకు గతంలోనే అదానీని ఒప్పించామని... అయితే వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత పెట్టుబడులు ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయాయని అన్నారు. విశాఖలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా భూములను ఆక్రమించారని... ఎ

వివరాలు 2లో..

# సుప్రీంకోర్టుపైనే గౌరవం లేదా

- మొదటి పేజి తరువాయి

పరస్పరం గౌరవించుకోవడం ప్రాథమిక విధి. అందరూ సమానదూరం పాటిస్తూ గౌరవించుకోవాలి" అని హితవు పలికారు. ముఖ్యమంత్రి చేసిన ప్రకటన గురించి చూశారా? అని తెలంగాణ ప్రభుత్వం తరపున హాజరైన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీని న్యాయమూర్తులు ప్రశ్నించారు. అందుకు ఆయన స్పందిస్తూ.. తానూ చూశానని, ఆ వ్యాఖ్యలు పూర్తిగా అవాంఛనీయమన్నారు. తెలంగాణ ప్రభుత్వం తరపున మరో సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా జోక్యం చేసుకుంటూ.. ముఖ్యమంత్రి ప్రకటనను తప్పుగా కోట్ చేశారని, ఈ కేసులో ఎవరు లబ్ధిదారు అని మాత్రమే రేవంత్‌రెడ్డి ప్రశ్నించారని పేర్కొన్నారు. సీఎం బుధవారం వివిధ అంశాలపై మాట్లాడారని, బహుశా వాటిని అటూఇటూగా అన్వయించి తప్పుగా కోట్ చేసి ఉండొచ్చని చెప్పారు.

### మీరు నియమించిన వ్యక్తినే ఎందుకు అనుమానిస్తున్నారు?

అంతకుముందు జస్టిస్ గవాయి మాట్లాడుతూ.. ఈ కేసులో సీనియర్ న్యాయవాది ఉమామహేశ్వరరావును ప్రాసిక్యూటర్‌గా నియమిస్తే ఎలా ఉంటుందన్న అభిప్రాయం వ్యక్తం చేసేలా పేరు ప్రస్తావించారు. అందుకు సిద్ధార్థలూథ్రా బదులిస్తూ.. ఆయన మంచి న్యాయవాదేనని, అయితే 5వ నిందితుడి తరపున హాజరయ్యారని పేర్కొన్నారు. తర్వాత జస్టిస్ గవాయి.. ప్రస్తుత ప్రాసిక్యూటర్ సురేందర్‌రావుకూ మంచి పేరుందని అభిప్రాయపడ్డారు. మీ (భారాస) ప్రభుత్వమే నియమించిన ఆయనపై ఇప్పుడు నమ్మకం కోల్పోవడానికి కారణమేంటని జగదీశ్‌రెడ్డి తరఫు సీనియర్ న్యాయవాది దామా శేషాద్రినాయుడిని ప్రశ్నించారు. ఈ ఇద్దరు న్యాయవాదులు మంచివారని తమకు సమాచారం అందిందన్నారు. ఈ కేసులో విచారణ ఆగిపోవడానికి సుప్రీంకోర్టు ఇచ్చిన స్టే కారణమని, ప్రాసిక్యూటర్ తప్పేమీ లేదని జస్టిస్ గవాయి అన్నారు. అందుకు శేషాద్రినాయుడు బదులిస్తూ.. 'ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రికి రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. అదొక్కటే మా అనుమానం' అన్నారు. దీనిపై జస్టిస్ గవాయి స్పందిస్తూ.. 'పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ముఖ్యమంత్రులకు రిపోర్ట్ చేయాల్సిన అవసరం ఉండదు' అని పేర్కొన్నారు. తర్వాత శేషాద్రినాయుడు స్పందిస్తూ.. తమ ఆందోళన అంతా పోలీసుల విషయంలోనే అని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రే హోంశాఖ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని, ఏసీబీ ఆయన చేతుల్లోనే ఉందని తెలిపారు. నిందితుడు, ప్రాసిక్యూటర్ కూడా ఆయనే అని పేర్కొన్నారు. పోలీసులు ఆయనకు రిపోర్ట్ చేయకుండా, న్యాయస్థానమే పర్యవేక్షిస్తే సమస్య ఉండదన్నారు. ఈ వాదనలను ముకుల్ రోహత్గీ ఖండించారు. అది అనవసరమైన పరిస్థితులకు దారితీస్తుందన్నారు. ఇదే సందర్భంగా న్యాయవాది సిద్ధార్థలూథ్రా.. మరో యువ న్యాయవాది అవినాష్ దేశాయ్ పేరును సూచించారు. అప్పుడు శేషాద్రినాయుడు జోక్యం చేసుకుంటూ.. ప్రాసిక్యూటర్ నియామకాన్ని తాము ధర్మాసనానికే వదిలిపెడుతున్నామని తెలిపారు. ఇది ట్రాప్ కేసు అని, ఫోరెన్సిక్ నివేదికలు కూడా ఉన్నాయన్నారు. అందుకు తెలంగాణ ప్రభుత్వ సీనియర్ న్యాయవాది ముకుల్‌రోహత్గీ బదులిస్తూ.. ఇది పదేళ్ల నాటి కేసని, అందులో సగం అభియోగాలకు కాలం చెల్లిందన్నారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై న్యాయమూర్తులు ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో.. తదుపరి నిర్ణయాన్ని సోమవారానికి వాయిదా వేయాలని కోరారు.

### ఇలాంటి పిటిషన్లను ఎందుకు స్వీకరించాలి?

అంతకుముందు ఉదయం విచారణ ప్రారంభంలో జస్టిస్ బీఆర్ గవాయి.. 'కేవలం అనుమానాలపై దాఖలు చేసిన ఈ బదిలీ కేసును ఎందుకు స్వీకరించాల'ని జగదీశ్‌రెడ్డి తరఫు సీనియర్ న్యాయవాది ఆర్యామా సుందరాన్ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. 'ఈ కేసులో ప్రత్యేక ప్రాసిక్యూటర్‌ను మీ ప్రభుత్వం (భారాస) నియమించిందా? లేదా?' అని ప్రశ్నించగా.. ఆయనపై తమకు విశ్వాసం లేదని న్యాయవాది బదులిచ్చారు. దాంతో జస్టిస్ గవాయి స్పందిస్తూ.. 'మేం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ న్యాయమూర్తులతో సంప్రదించి ఒక ప్రత్యేక ప్రాసిక్యూటర్‌ను నియమిస్తాం. 2021 నుంచి ఈ కేసులో స్టే ఉండగా.. అప్పట్లో మీరు ఎలాంటి చర్యలు తీసుకోకుండా.. 2024లో ఎన్నికల ఫలితాలొచ్చాక ఇలాంటి పిటిషన్లు వేస్తారా?' అని ప్రశ్నించారు. పిటిషన్‌లో బలమైన కారణాలు కనిపించలేదన్నారు. ఏసీబీ ముఖ్యమంత్రి కింద పనిచేస్తోందంటూ న్యాయవాది చెప్పబోగా.. జస్టిస్ గవాయి ఒక దశలో.. ఈ కేసును డిస్మిస్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అలా వద్దని, ఏదో ఒక ఉత్తర్వు జారీ చేయాలని న్యాయవాది విజ్ఞప్తి చేశారు. బాధ్యతాయుతమైన ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తి అలాంటి ప్రకటనలు చేస్తే కొందరిలో అవి కచ్చితంగా అనుమానాలు రేకెత్తిస్తాయి. కవితకు బెయిల్ మంజూరుపై మాట్లాడటమంటే కోర్టుపై వ్యాఖ్యలు చేయడమే. రాజ్యాంగబద్ధమైన బాధ్యతలు నిర్వర్తించేవారు ఇలా మాట్లాడతారా? రాజకీయపార్టీల ఆరోపణల్లోకి కోర్టులను ఎందుకు లాగుతున్నారు? ఒకవేళ దేశంలోని సర్వోన్నత న్యాయస్థానంపైనే మీకు గౌరవం లేకుంటే, ముఖ్యమంత్రి ప్రవర్తన ఇలాగే ఉంటే ఓటుకు నోటు కేసు విచారణను వేరే రాష్ట్రంలో ఎదుర్కొమ్మనండి

# సీఎం అన్నకు నోటీసులు

- మొదటి పేజి తరువాయి

చెరువుల భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టినోళ్లపై అధికారులు కొరడా ఝులిపిస్తున్నారు. ఇందులో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి సొంత అన్న తిరుపతి రెడ్డికి సైతం నోటీసులు అందజేశారు. హైదరాబాద్ మాదాపూర్ లోని అమర్ సొసైటీలో 600 గజాల్లో తిరుపతి రెడ్డికి ఇల్లు, ఆఫీస్ ఉంది. అయితే తిరుపతి రెడ్డి ఇల్లు దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందని అధికారులు ఆయనకు నోటీసులు అందజేశారు. రంగారెడ్డి కలెక్టర్ పేరుతో ఉన్న ఆ నోటీసులను శేరిలింగంపల్లి రెవెన్యూ అధికారులు తిరుపతి రెడ్డికి అందజేశారు. వాల్టా చట్టంలోని సెక్షన్23(1) ప్రకారం నోటీసులు జారీ చేస్తున్నట్టు పేర్కొన్నారు. 30 రోజుల్లోగా అక్రమ నిర్మాణాలను తొలగించాలని ఆదేశించారు. లేదంటే తామే కూల్చివేస్తామని హెచ్చరించారు.

అమర్ సొసైటీతో పాటు ఇక్కడున్న కావూరి హిల్స్, డాక్టర్స్ కాలనీ, నెక్టార్ గార్డెన్ ప్రాంతాలు దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌పరిధిలోకి వస్తాయి. ఇక్కడ గత కొన్నేండ్లుగా యథేచ్ఛగా నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇప్పుడా అక్రమ నిర్మాణాలను గుర్తించిన అధికారులు.. మొత్తం 204 మందికి నోటీసులు అందజేశారు. 30 రోజుల్లోగా స్వచ్ఛందంగా కూల్చివేతలు చేపట్టాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

లేదంటే తామే కూల్చివేస్తామని హెచ్చరించారు.

ఇలా నోటీసులు అందుకున్న వాళ్లలో బీఆర్‌ఎస్‌ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు. ఆయనకు అమర్ సొసైటీలో క్యాంప్ ఆఫీస్ ఉంది. అలాగే మరికొంతమంది సినీ, వ్యాపార ప్రముఖులతో పాటు ఐఏఎస్, ఐపీఎస్‌లు ఉన్నారు. కాగా అధికారులు జారీ చేసిన నోటీసుల్లో ఈ నెల మూడో తేదీ ఉన్నది.

## సంపులో పడి చిన్నారి మృతి.




మండలంలోని పడమటి తండా గ్రామ శివారు కొత్త తండా లో గురువారం సుమన్ వెన్నెల దంపతుల ద్వితీయ కుమార్తె మూడు సంవత్సరాల పాప సంపులో పడి మృతి చెందింది. గ్రామస్తుల కథనం ప్రకారం సుమన్ వెన్నెల వారి మూడు సంవత్సరాల కూతురును పాప నానమ్మ వద్ద నుంచి వారు పనులు నిమిత్తం వెళ్లారు. నానమ్మ దగ్గర ఆడుకుంటున్న పాప సాయంత్రం పూట ఇంటి ముందు ఆడుకుంటూ సంపులో పడిపోయింది పాప కనిపించడం లేదని నానమ్మ వెతకడంతో సంపులో కనిపించింది. అప్పటికే పాప మృతి చెందింది. పాప మృతి తో కుటుంబంలోనూ తండాలోనూ విషాదఛాయలనుకున్నాయి. రోదనలు మిన్నంటాయి.

## తెలుగునీ ఆదరిద్దాం వెలుగును పంచుదాం.

**సీతానగరం పాఠశాల లో తెలుగు భాషా దినోత్సవం వేడుకలు.**

**ఉపాధ్యాయుడు పులి దేవేందర్ ఆధ్వర్యంలో.**




ఆగస్టు 29 నాడు తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా గూడూరు మండలం సీతా నాగారం పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి దేవేందర్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.. సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పులి దేవేందర్ మాట్లాడుతూ పరభాష వ్యామోహంతో తెలుగు భాషను మర్చిపోతున్నారని, తెలుగు భాషా తల్లిపాలవంటిదని, పరభాష పోతపాల వంటిదని,కార్పొరేట్ పాఠశాలలో అసలు తెలుగునే పట్టించుకోవడంలేదని,తెలుగు కు తెగులు పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాలు సాధించాలంటే పరభాష అవసరమే కానీ తెలుగు భాషను ఆదరించాలి, అభిమానించాలని దేవేందర్ అన్నారు. వ్యవహారిక భాషా ఉద్యమకర్త గిడుగు రామ్మూర్తి పంతులు జన్మదినం సందర్భంగా పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం వేడుకలు జరిపి తెలుగు యొక్క గొప్పదనాన్ని పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ సి ఆర్ పి బావ్ సింగ్, అంగన్వాడి టీచర్ శ్రీలత, ఆయుష్మన్ భారత్ ఉద్యోగులు ఏం.ఈశ్వరమ్మ, ఏ.రమ్య, కే.రజిత, బి.దేవి,స్కూల్ వర్కర్ తాటి రాకేష్ లు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించండి

-బిజెపి జిల్లా అధ్యక్షులు జీఎం శేఖర్




**పెనుకొండ, ఆగస్టు 29,:** రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న బిజెపి సభ్యత్వ నమోదు కార్య క్రమంలో బాగంగా స్థానిక పరిగి మండలం లో బంగారు చంద్ర అధ్యక్షతన బిజెపి సీనియర్ నాయకులు మండల సభ్యత్వ ప్రముక్ పరిగి వేణుగోపాల్ రావ్, బిజెపి సత్య సాయి జిల్లా అధ్యక్షులు జి.యం.శేఖర్ స్వామి ముఖ్య అతిథిగా పాల్గొని సభ్యత్వ నమోదు ప్రక్రియ విది విధానాల గురించి వివరించారు, ఈ సంధర్భంగా పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం చేశారు ,ఈ సందర్భంగా బిజెపి ఎంపీటీసీ కే ఎన్ చంద్రశేఖర్ రెడ్డి కూటమి నాయకులు తెలుగుదేశం మండల్ కన్వీనర్ గోవింద్ రెడ్డి, మాజీఎంపీపీ సత్యనారాయణ, సీనియర్ నాయకులు కృష్ణమూర్తి స్వామి,మాజీ జెడ్పిటిసి సూర్యనారాయణ, యువ నాయకులు ప్రవీణ్ రెడ్డి, జనసేన నాయకులు అశ్వర్థ నారాయణ, బిజెపి నాయకులు వేదవ్యాస్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా పలువురు బిజెపి పార్టీలో చేరారు ,వారికి కండువా కప్పి జిల్లా అధ్యక్షులు ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో మండల కమిటీ బిజెపి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## అనంతను కలిసిన స్టాండింగ్ కమిటీ సభ్యులు

**తమను ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపిన కార్పొరేటర్లు**

**నగరంలో అభివృద్ధి పనులు జరిగేలా చొరవ చూపాలన్న అనంత**



**అనంతపురం, ఆగస్ట్ 29 ,:** అనంతపురం నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఇక లాంఛనం కానుంది. మొత్తం ఐదు స్థానాలకు గాను వైసీపీ తరపున మాత్రమే ఐదు మంది కార్పొరేటర్లు బుధవారం నామినేషన్ వేసిన విషయం తెలిసిందే. గురువారం నామినేషన్ల పరిశీలన జరుగగా అన్నీ సవ్యంగా ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది. దీంతో ఇక ఎన్నిక ఏకగ్రీవం కానుంది. ఈ నేపథ్యంలో స్టాండింగ్ కమిటీ సభ్యులుగా నామినేషన్ వేసిన నరసింహులు, రహంతుల్లా, అనీల్ కుమార్ రెడ్డి, సుజాత, నాగవినూతలు గురువారం సాయంత్రం వైసీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ అనంత వెంకటరామిరెడ్డిని ఆయన స్వగృహంలో కలిశారు. పుష్పగుచ్ఛాలు అందించి కృతజ్ఞతలు తెలియజేశారు. తమను స్టాండింగ్ కమిటీ సభ్యులుగా ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలని సూచించారు. నగరంలో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చొరవ చూపాలని తెలిపారు.

## వైసీపీ మునిగిపోయిన నావ.. జగన్ చేతులారా చేసుకున్నాడు

తాము గేట్లు ఎత్తేస్తే వైసీపీ పూర్తిగా ఖాళీ అవుతుందని మాజీ మంత్రి, టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఇద్దరు వైసీపీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావులు ఈరోజు తమ పదవులకు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. వీరిద్దరూ టీడీపీ తీర్థం పుచ్చుకోనున్నారు. ఈ నేపథ్యంలో గంటా మాట్లాడుతూ... వైసీపీ మునుగుతున్న నావ అని గతంలో చెప్పానని... వైసీపీ మునిగిపోయిన నావ అని ఇప్పుడు చెపుతున్నానని అన్నారు. వైసీపీకి ఈ పరిస్థితి రావడానికి ఆ పార్టీ అధినేత జగనే కారణమని గంటా చెప్పారు. త్వరలోనే మిగిలిన ఎంపీలు, ఎమ్మెల్యేలు కూడా వైసీపీని వీడుతారని జోస్యం చెప్పారు. ఇంత జరుగుతున్నా జగన్ లో ఎలాంటి మార్పు లేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా జగన్ తన తీరును, వ్యక్తిత్వాన్ని మార్చుకుంటే... వచ్చే ఎన్నికల తర్వాతైనా ఆయనకు ప్రతిపక్ష హోదా వచ్చే అవకాశం ఉంటుందని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు నెలలకే రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన పెట్టాలని డిమాండ్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. జగన్ మానసిక పరిస్థితి బాగోలేదని ఆయన చెల్లెలు షర్మిలే చెప్పారని అన్నారు.

## వైసీపీకి, రాజ్యసభ సభ్యత్వానికి మోపిదేవి, బీద మస్తాన్ రావు రాజీనామా

- మొదటి పేజి తరువాయి

రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈమేరకు వీరిద్దరూ ఈ రోజు రాజ్యసభ ఛైర్మన్ ను కలిసి, రాజీనామా లేఖలను అందజేశారు. అనంతరం వైసీపీకి గుడ్ బై చెబుతున్నట్లు మోపిదేవి వెంకటరమణ ప్రకటించారు. తన రాజీనామాకు చాలా కారణాలు ఉన్నాయన్న మోపిదేవి వెంకటరమణ.. చాలా రోజుల పాటు ఆలోచించాకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.

గెలుపైనా ఓటమైనా స్థానిక రాజకీయాల్లో ఉండడమే తనకు ఇష్టమని చెప్పుకొచ్చారు. రాజ్యసభకు రావడం తనకు ఇష్టంలేదన్నారు. త్వరలో తెలుగుదేశం పార్టీలో చేరబోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. టీడీపీలో తనకు ఎలాంటి బాధ్యతలు అప్పగిస్తారనేది త్వరలోనే తెలుస్తుందని చెప్పారు. తాను పదవుల కోసం పార్టీ మారలేదని ఈ సందర్భంగా మోపిదేవి స్పష్టం చేశారు.

### వ్యక్తిగత కారణాలే.. బీద మస్తాన్ రావు

మోపిదేవి వెంకటరమణతో కలిసి రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన బీద మస్తాన్ రావు స్పందిస్తూ.. వ్యక్తిగత కారణాల వల్ల పార్టీకి, పదవికి రాజీనామా చేసినట్లు చెప్పుకొచ్చారు. భవిష్యత్ కార్యాచరణపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. ఏ పార్టీలో చేరాలనేదానిపై తన అభిమానులు, కార్యకర్తలతో చర్చించి నిర్ణయం తీసుకుంటానని వివరించారు. ఇప్పటి వరకు సహకరించిన వైసీపీ అధినేత జగన్ కు, పార్టీ కార్యకర్తలకు ఈ సందర్భంగా బీద మస్తాన్ రావు కృతజ్ఞులు తెలిపారు.

# అంబానీని దాటేసిన అదాని

- మొదటి పేజి తరువాయి

జునైద్ మాట్లాడుతూ..'రూ.11.6 లక్షల కోట్ల సంపదతో గౌతమ్ అదానీ కుటుంబం హురున్ ఇండియా రిచ్ లిస్ట్ 2024లో టాప్‌లో నిలిచింది. గత ఏడాది భారత్‌లో ప్రతి ఐదు రోజులకు ఒక కొత్త బిలియనీర్ తయారయ్యాడు. చైనా బిలియనీర్ల సంఖ్య 25 శాతం పడిపోయింది. భారత్‌లో వీరి సంఖ్య 29% పెరిగింది. దాంతో దేశంలో రికార్డు స్థాయిలో బిలియనీర్ల సంఖ్య 334కు చేరింది. ఆసియా సంపద సృష్టిలో భారత వాటా అధికమవుతోంది' అని తెలిపారు.

2024 హురున్ ఇండియా రిచ్ లిస్ట్‌లో తక్కువ వయసు ఉన్న వారిగా జెప్టో క్విక్ కామర్స్ సంస్థ సహ వ్యవస్థాపకురాలు కైవల్య వోహ్రా(21) నిలిచారు. మొదటిసారిగా బాలివుడ్ నటుడు షారుఖ్ ఖాన్ హురున్ ఇండియా రిచ్ లిస్ట్‌లో చోటు సంపాదించారు. ఐపీఎల్ జట్టు కోల్‌కతా నైట్ రైడర్స్‌లో తాను వాటాలు కలిగి ఉండడంతో వాటి విలువ పెరిగింది. దీంతో పాటు రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్మెంట్ కూడా ఆయనకు కాసులు కురిపించిందనే చెప్పాలి. మొత్తానికి రూ.7,300 కోట్లతో ఈ లిస్ట్‌లో స్థానం సంపాదించాడు. సెలబ్రిటీల్లో బాలీవుడ్ నటి జూహీ చావ్లా కూడా హురున్ సంపన్నుల జాబితాలో చోటు సంపాదించింది. ఆమె సంపద 4600 కోట్లుగా ఉంది. హృతిక్ రోషన్ ఆస్తి సుమారు రెండు వేల కోట్లుగా ఉంది. బిగ్ బి అమితాబ్ 1,600 కోట్ల సంపదతో నాలుగో స్థానంలో నిలిచాడు. డైరెక్టర్ కరణ్ జోహార్ సంపద 1400 కోట్ల తో జాబితాలో ఉన్నారు. హురున్ ఇండియా రిచ్ లిస్టు ప్రకారం భారత్‌లో 1539 మంది వెయ్యి కోట్ల కన్నా ఎక్కువ కలిగి ఉన్నారు.

## ఫాంహౌస్ లో తీవ్ర భావోద్వేగం...

- మొదటి పేజి తరువాయి

ఈరోజు ఎర్రవల్లిలో ఉన్న ఫామ్ హౌస్ కు వెళ్లారు. ఫామ్ హౌస్ లో తన తండ్రి పాదాలకు నమస్కరించి, ఆయన చేతికి ముద్దు పెట్టారు. కొన్ని నెలల పాటు తన కూతురు జైల్లో ఉండటంతో తల్లడిల్లిపోయిన కేసీఆర్...

ఆమెను చూడగానే తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని హత్తుకున్నారు. కూతురును చాలా రోజుల తర్వాత చూసిన ఆనందం ఆయన ముఖంలో కనిపించింది. ఈ సందర్భంగా కవిత భర్త అనిల్, కుమారుడు కూడా అక్కడ ఉన్నారు.

కవిత రాకతో ఎర్రవెల్లిలోని ఫాంహౌస్ కోలాహలంగా మారింది. 10 రోజుల పాటు ఫాంహౌస్ లోనే కవిత విశ్రాంతి తీసుకోనున్నారు. బెయిల్ పై కవిత విడుదల కావడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో సంతోషం నెలకొంది. మరోవైపు తనను కలిసేందుకు ఎవరూ ఫామ్ హౌస్ కు రావద్దని కవిత విన్నవించిన సంగతి తెలిసిందే.

## పెట్టుబడిదారులు రాష్టానికి మళ్లీ వస్తున్నారు

- మొదటి పేజి తరువాయి

క్కడెక్కడ ఆక్రమణలు జరిగాయో త్వరలోనే వివరాలతో సహా చెపుతామని లోకేశ్ అన్నారు. విశాఖలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేశారని... భూములు లాక్కున్నారని, కిడ్నాప్ లు చేశారని మండిపడ్డారు. దసపల్లా భూములను లాక్కున్నారని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు హామీలకు కట్టుబడి ఉన్నామని... అయితే, అన్నింటినీ నెరవేర్చడానికి ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వాలని అన్నారు.

## హైదరాబాద్ ఇమేజ్‌ను పెంచేలా గణేశ్‌ఉత్సవాలు

- మొదటి పేజి తరువాయి

అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని చెప్పారు. "సెప్టెంబరు16న మిలాద్ ఉన్ నబీ ఉంది. ఆ మరుసటి రోజు17న వివిధ రాజకీయ పార్టీలు పలు కార్యక్రమాలు చేపడతాయి. అదే రోజున నిమజ్జనం కూడా ఉంటుంది. అందువల్ల అన్ని కార్యక్రమాలపై సరైన ప్రణాళికతో ముందుకు సాగాలి. అధికారులు, మండప నిర్వాహకులు సమన్వయంతో వ్యవహరించాలి" అని సీఎం సూచించారు. గణేశ్ ఉత్సవాల నిర్వహణపై గురువారం సాయంత్రం సెక్రటేరియెట్ లో ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. గణేశ్ ఉత్సవాల్లో మండప నిర్వాహకులు బాధ్యతతో వ్యవహరించాలని చెప్పారు. అనుమతులు తీసుకుని మండపాలు ఏర్పాటు చేసుకోవాలని, ముందుగా ఉచిత విద్యుత్ సరఫరా కోసం తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. మండప నిర్వాహకులు ఆన్‌లైన్‌లో లేదా ఆఫ్‌లైన్‌లో అనుమతులు తీసుకోవడం వలన ఆయా ప్రాంతాల్లో భద్రత, ట్రాఫిక్ ఇతర ఇబ్బందులు తలెత్తకుండా చూసే అవకాశం ఉంటుందన్నారు. మొత్తం విగ్రహాలను హుస్సేన్ సాగర్‌కే కాకుండా ఇతర చెరువుల్లోనూ నిమజ్జనం చేసే అవకాశాన్ని పరిశీలించాలని సూచించారు. కాగా, గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి సభ్యులు అంతకుముందు చేసిన విజ్ఞప్తికి సీఎం సానుకూలంగా స్పందించారు. సమీక్షా సమావేశంలో పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గోల్డ్ మెడల్ సాధించిన భద్రాచలం వాసికి పొదెం వీరయ్య సన్మానం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 29,భద్రాచలం లోని గౌరవ తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ క్యాంపు కార్యాలయం లో... హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో – జవాలిన్ త్రో విభాగం లో బంగారు పతకం సాధించిన భద్రాచలం వాసి అమ్రిన్ ను వారి కుటుంబ సభ్యుల సమక్షంలో పొదెం వీరయ్య సన్మానించారు. భద్రాచలం వాసి హైదరాబాదులో జరిగినటువంటి కాంపిటీషన్లో మొదటి స్థానం కైవసం చేసుకుని గోల్డ్ మెడల్ సాధించటం చాలా సంతోషంగా ఉందని ఆ అమ్మాయిని ప్రశంసిస్తూ అదేవిధంగా కాలేజీ ప్రిన్సిపల్ శేషబాబు మరియు కోచ్ గిరి ప్రసాద్లను కూడా ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గం మైనారిటీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి ఆరిఫ్ మరియు భద్రాచలం పట్టణ మైనారిటీ అధ్యక్షులు ఎస్.కె అలీమ్ మైనారిటీ సెల్ బాబాజీ, ఉస్మాన్, మస్తాన్, పాషా, మైరుదిన్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ క్రీడలకు గిరిజన క్రీడాకిరుని ప్రోత్సాహించి 50వేలు రూ" ఆర్థిక సహాయం.

- చేసిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 29,
భద్రాచలం అంతర్జాతీయ క్రీడలకు గిరిజన క్రీడాకిరుని ప్రోత్సాహించి 50వేల రూ,,లను ఆర్థిక సహాయం చేసిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.
టింగ ధర్మతేజ అనే యువకుడు క్రీడాల పట్ల ఆసక్తితో మన దేశం నుండి నేపాల్ దేశం తైక్వండ్ క్రీడలకు వెళ్లడానికి ఆర్థిక ఇబ్బందులు ఉండగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుని కలిసి వారి సమస్యలను తెలియజేశారు...
వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు 50వేల రూపాయలను ఆర్థిక సాయం చేశారు. నేపాల్ దేశంలో విజయం సాధించి పతాకంతో మన రాష్ట్రాని కి, మన నియోజకవర్గ వర్గం మంచి పేరు మరియు పతాకంతో తిరిగి రావాలని ప్రోత్సహించినారు.

# ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



పలమనేరు నియోజకవర్గం ఆగస్టు 28 సి కె న్యూస్: తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా, లక్ష్మీ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యందు, తెలుగు భాష దినోత్సవం మరియు గిడుగు రామ్మూర్తి జయంతిని నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం జయంతి మాట్లాడుతూ.... దేశభాషలందు తెలుగు లెస్స అని , 56 అక్షరాల మాలిక తెలుగు అని తెలుగులో ఉన్నంత స్పష్టత మరి ఏ ప్రపంచ భాషలయందు కనపడదని, తెలుగువారిగా పుట్టడం మన అదృష్టమని ,ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు.

సామాజిక సేవా కార్యకర్త మధుమోహన్రావు మాట్లాడుతూ.... తెలుగు భాష ఔనత్యాన్ని కాపాడడానికి ,ఎంతోమంది మేధావులు, మహానుభావులు కృషి చేశారని, శ్రీకృష్ణదేవరాయలు తెలుగు భాషకు చేసిన సేవ ఎనలేనిదని, గిడుగు రామ్మూర్తి జయంతిని, తెలుగు భాషాదినోత్సవాన్ని పురస్కరించుకొని, ఈరోజు, ఈ కార్యక్రమం జరగడం చాలా సంతోషదాయకమని, ఈ సందర్భంగా, మధుమోహన్రావు తెలియజేశారు.

దేశభక్తి గీతాలు పాడడంలో, ఇటీవల అవార్డు పొందిన సుకన్య.... తెలుగు భాష గురించి, తెలుగు భాష ఔన్నత్యం గురించి పాట పాడి,,తెలుగు భాష మీద ఉన్న మక్కువను చాటుకున్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగు తల్లి విగ్రహానికి పూలహారాలు వేసి, పూజ చేసి ,స్కూల్ పిల్లల చేత మా తెలుగు తల్లికి పాట పాడించి, ర్యాలీ కూడా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం జయంతి, సామాజిక సేవా కార్యకర్త మధుమోహన్రావు, దేశభక్తి గీతాలాపకురాలు సుకన్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి బియ్యం అందజేత...



సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 29:ఇటీవల ఆలేరు మున్సిపాలిటీ 7వ వార్డ్ కి చెందిన దండు సతీష్ అనారోగ్య కారణంగా మరణించడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న ఆలేరు కాంగ్రెస్ పార్టీ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాసుల భాస్కర్ ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సేవ కార్యక్రమాలని స్ఫూర్తి గా తీసుకొని పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల సూచనల మేరకు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ తమ వంతు సహాయం గా గురువారం రోజున బియ్యం బ్యాగు అందించడం జరిగింది.వారితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు బరిగే శ్రీనివాస్,వట్టిపల్లి లక్ష్మణ్,పర్శ నరేష్,పుప్పాల రాజేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# చింతా లక్ష్మీ నగర్ నిరుపేదలకు గృహవసతి రక్షణ కల్పించాలి.

పినపాక ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లుకి వినతి పత్రం అందజేసిన గోదావరి ముంపు బాధితులు, నిరుపేదలు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 29,పినపాక నియోజకవర్గం బూర్గంపాడు మండల పరిధిలోని కృష్ణ సాగర్ పంచాయతీ అటవీ ప్రాంతంలో సీతారామ కాలువ సమీపంలో గోదావరి వరద ముంపు బాధితులు నిర్మించుకున్న నిరుపేద గుడిసె వాసులకు గృహవసతి మరియు రక్షణ కల్పించాలని కోరుతూ గురువారం మణుగూరు స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుకి నిరుపేదల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో కలిసి తమ కష్టాలను చెప్పుకోవడంతో పాటు ఒక వినతి పత్రాన్ని కూడా అందజేశారు. ఈ సందర్భంగా గోదావరి ముంపు బాధితుల మరియు ఇండ్లు లేని నిరుపేదల పోరాట కమిటీ కార్యదర్శి సున్నం భూలక్ష్మి మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం పరిధిలోని మణుగూరు అశ్వాపురం బూర్గంపాడు మండలం చెందిన ఇండ్లు లేని నిరుపేదలు గోదావరి ముంపు బాధితులు సుమారు మూడు వందల అరవై మంది పోరాట కమిటీ ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాల నుండి ఆందోళనలు చేస్తున్నామని గత ప్రభుత్వం తమను పట్టించుకోలేదని నాటి ప్రతిపక్ష నేత నేటి ముఖ్యమంత్రి అసెంబ్లీ ఎన్నికలకు ముందు పాద యాత్ర సందర్భంగా సమస్యను వారి దృష్టి కూడా తీసుకువెళ్లామని అప్పట్లో ఆయన సానుకూలంగా స్పందించారని ఇందిరమ్మ రాజ్యం రాబోతుందని పేదలకు తప్పకుండా న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారని. అట్టి హామీతో ఇందిరమ్మ రాజ్యంలో తమకు న్యాయం జరుగుతుందని నమ్మకం తో ఉన్నామని బూర్గంపాడు మండలం కృష్ణసాగర్ పంచాయతీ అటవీ ప్రాంతంలో సీతారామ సాగర్ కాలువ సమీపంలో నిరుపయోగంగా ఉన్న భూమిలో తాత్కాలికంగా గుడిసెలు వేసుకున్నామని త్రాగునీరు విద్యుత్ సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నామని దోమల తో సహజీవనం చేస్తున్నామని సుమారు పదమూడు లక్షల రూపాయలు ఖర్చు చేసి గుట్టలుగా ఉన్న ప్రాంతాన్ని చదును చేసుకున్నామని తమ వల్ల ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేకున్నా పోలీసు శాఖ సహకారంతో తమ గుడిసెలు ఖాళీ చేసేందుకు నీటిపారుదల శాఖ మరియు ఫారెస్ట్ అధికారులు సమాయాతం అవటంతో పాటు ప్రయత్నాలు ముమ్మరం చేశారని నిరుపేదలను ఆదుకోవాల్సిన ప్రభుత్వ శాఖ అధికారులు తమపై దాడి చేస్తే తమా గోస ఎవరికి చెప్పుకోవాలని వారు వాపోయారు. తమ ప్రాంత గౌరవ ఎమ్మెల్యేగా తమకు అండగా నిలవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి అయినా సరే తమ సమస్యను పరిష్కరించాలని చింత లక్ష్మీ నగర్ కు గృహవసతి మరియు రక్షణ కల్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గృహ పోరాట కమిటీ సభ్యులు కోడిమి రాధా, రాపర్తి లక్ష్మి, మరల కృపారాణి, సోడే అచ్చమ్మ, బిల్లా చంద్రకళ, వెంకటమ్మ, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎంపీ రఘురాం రెడ్డి పర్యటన



సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం: ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో శుక్రవారం పర్యటించనున్నారు. ఈ మేరకు టూర్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ తుంబూరు దయాకర్ రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా సుజాతనగర్ మండలంలోని సర్వారం గ్రామానికి ఉదయం 10 గంటలకు చేరుకుంటారని పేర్కొన్నారు. అనంతరం సింగభూపాలెం, రాఘవపురం, సుజాతనగర్లలో పర్యటించి కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కలుసుకుంటారని తెలిపారు. ఆ తర్వాత కొత్తగూడెం (విద్యానగర్) లోని పార్టీ క్యాంప్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేస్తారు. తర్వాత కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో ఎంపీ పర్యటన కొనసాగుతుందని పేర్కొన్నారు. సాయంత్రం 4:30 గంటలకు రామవరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి వెళ్లి.. తన భారీ విజయానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలుపుతారు. అనంతరం గౌతమ్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో ఎంపీ రఘురాం రెడ్డి సమావేశమవుతారని. కూలీలైన్, న్యూ గొల్లగూడెం లలో 16, 17, 18, 19, 20, 24వ వార్డులకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను కలుసుకుంటారు. వారితో ఆత్మీయ సమావేశమవడంతో పాటు.. ఆయా ప్రాంతాల ప్రజల సమస్యలు తెలుసుకుంటారని దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. కావున నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై ఎంపీ రఘురాం రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

# మా హాస్టల్ మాకే కావాలంటూ విద్యార్థినిల ధర్నా



సీకే న్యూస్ వేములపల్లి ఆగస్టు 29 :గురువారం ఉదయం 9 గంటల ప్రాంతంలో వేములపల్లి మండల మోడల్ స్కూల్ హాస్టల్ కి సంబంధించిన విద్యార్థినిలు హాస్టల్ గేటు ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థినులు మాట్లాడుతూ
మాడుగులపల్లి మండలానికి సంబంధించినటువంటి కస్తూర్బా గాంధీ హాస్టల్ లో చదివే విద్యార్థునిలకు హాస్టల్ వసతి లేకపోవడంతో వారిని వేములపల్లి మోడల్ స్కూల్ హాస్టల్ కి తరలించడంతో ఇక్కడ ఉన్నటువంటి విద్యార్థునిలు ఇబ్బంది పడుతున్నామని దీనిపై విద్యాశాఖ అధికారులు పునరాలోచించి ఇట్టి నిర్ణయాన్ని వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు

# ఆలేరు పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి పద్మశాలి కుల బాంధవులకు ఆహ్వానం....

సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 29:దివి 30-08- 2024 శుక్రవారం రోజున ఉదయం 10 గంటలకు స్థానిక కమలమ్మ జనార్ధన్ ఫంక్షన్ హాల్ నందు పట్టణ పద్మశాలి సంఘం ఆలేరు మరియు పట్టణ పద్మశాలి యువజన సంఘం నూతన కార్యవర్గ కమిటీ ప్రమాణ స్వీకారానికి పద్మశాలి కుల బంధువులందరూ హాజరుకావాలని పట్టణ పద్మశాలి సంఘం నూతన అధ్యక్షులు పాశికంటి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి చిక్క శ్రవణ్ కుమార్ మరియు కార్యవర్గ సభ్యులు విలేకరుల సమావేశంలో తెలియజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో బింగి నరసింహులు,బేతి రాములు,ఆడెపు బాలస్వామి,కందగట్ల నరేందర్,ఎలగందుల సురేష్,గుజ్జ అశోక్,భేతి శ్రీనివాస్,చిట్టి మిల్ల వెంకటేశం , చింతకింది సిద్ధులు,రేగోటి వెంకటేశం,మెరుగు కృష్ణ , మంగళపల్లి వెంకటేష్ , దూడం లక్ష్మీనారాయణ,మెరుగు శ్రీధర్ పాసికంటి



శ్రీనివాస్,గిరి,ఆడెపు రాములు,బేతి బాలరాజు, కటకం మల్లేష్,చింతకింది మార్కండేయ,ఆడెపు పురుషోత్తం,దూడం మధు,భోగ శివ, కటకం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచల శ్రీరామచంద్రుని సేవలో తరించిన రాధాకృష్ణ మాష్టారు ధన్యజీవి.

భద్రాద్రి ప్రాంత పరిరక్షణ సమితి అధ్యక్షులు డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 29,స్వర్గీయ శేషం రాధాకృష్ణమూర్తి మృతదేవానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు. భద్రాచల శ్రీ సీతారామ చంద్రుల వారి సేవలో తరించిన రాధాకృష్ణ మాష్టారు ధన్యజీవి అని భద్రాద్రి ప్రాంత పరిరక్షణ సమితి అధ్యక్షులు డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి ఉద్ఘాటించారు
స్వర్గీయ శేషం రాధాకృష్ణమూర్తి భద్రాచల శ్రీ రామ చంద్రుడి కి మేలు కొలుపులు, సుప్రభాతం, దర్బార్ సేవ, పవళింపు సేవా కార్యక్రమాలు తన 14వ సంవత్సరం నుంచి 70 వ సంవత్సరం వరకు నిర్విరామంగా కొనసాగించారని, భక్త రామదాసు తీసుకొచ్చిన హరిదాసు వ్యవస్థలో వంశపారంపర్య వ్యస్థలో ఆఖరివారనీ, తొమ్మిది పదులు దాటిన స్వర్గీయ శేషం రాధాకృష్ణమూర్తి మాస్టారు మృతి కి చింతిస్తున్నామని వారి పవిత్ర ఆత్మకు శాంతి సద్గతులు ప్రాప్తించాలని డా.బూసి రెడ్డి శంకర్ రెడ్డి ప్రార్థించారు.

# ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు, పతకం సాధించిన సిటీస్టైల్ జిమ్ క్రీడాకారుడు.

- భద్రాద్రి జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 29, భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన మోడెం వంశి అనే పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు వాజేడు మండలం ఇప్పగూడెం కు చెంది దినసరి కూలీగా పనిచేస్తున్న యువకుడిని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ తరపున ప్రోత్సహించి జాతీయ స్థాయిలో గెలుపొంది, అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విషయం జిల్లా వాసులకు విధితమే. యూరప్ ఖండంలో మాల్టా దేశంలో జరిగే ఆగస్టు 28 నుంచి సెప్టెంబర్ 7 వరకు జరిగే అంతర్జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొనాలంటే ప్రతి క్రీడాకారుడు 2, 10,000/- రూపాయలను పవర్ లిఫ్టింగ్ ఇండియాకు చెల్లించవలసి ఉండగా, నిరుపేద గిరిజన బిడ్డ అయిన మోడెం వంశీ వెళ్లలేక చేతులెత్తేశాడు. ఈ విషయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ దృష్టికి రాగా మోడెం వంశీని ఎలాగైనా భారతదేశం తరుపున అంతర్జాతీయ స్థాయి పోటీలకు పంపాలని కంకణం కట్టుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు, ప్రెసిడెంట్ భోగాల శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, కోశాధికారి మహంతి వెంకట కృష్ణాజి, భద్రాచలం పట్టణంలో మరియు సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేసి విరాళాలు సేకరించి పంపడం జరిగింది. ఆగస్టు 28న మాల్టా దేశంలో జరిగిన 66 కేజీల జూనియర్స్ విభాగంలో బెంచ్ ప్రెస్ 140 కేజీలు, స్క్వాట్స్ 280 కేజీలు, డెడ్ లిఫ్ట్ 242.5 కేజీలు టోటల్ గా 662.5 కేజీల బరువు ఎత్తి బంగారు పతకాన్ని సాధించి అంతర్జాతీయ స్థాయిలో మాల్టా దేశంలో భారతదేశ త్రివర్ణ పతకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా మోడెం వంశీ ఫోన్ ద్వారా తనకు ఆర్థిక సహాయం అందించిన,
ఐటీడీఏ పిఓ రాహుల్ కి,భద్రాచలం ఎమ్మెల్యే, డాక్టర్ తెల్లం వెంకట్రావుకి, మరియు భద్రాచలం డాక్టర్స్ కి, తనకు ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# రాస్తారోకో చేసిన బిజెపి శ్రేణులు.





- నిర్లక్ష్యంగా పడి ఉన్న వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని వెంటనే ప్రారంభించాలి.
- నంబూరు రామలింగేశ్వర రావు,

**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.** సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు ఆచంట నాగస్వామి, మండల అధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణంలో నిర్లక్ష్యంగా పడి ఉన్న 100 పడకల హాస్పటల్ ను వెంటనే ప్రారంభించాలని బిజెపి నాయకులు ప్రభుత్వ ఆస్పటల్ ముందు ఉన్న రహదారి మీద రాస్తారోకో చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వర రావు మాట్లాడుతూ సత్తుపల్లి పట్టణంలో నిర్మించిన వంద పడకల హాస్పటల్ ను వెంటనే ప్రారంభించాలని, దానికి కావాల్సిన నిధులను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .సత్తుపల్లి పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు విష జ్వరాలతో అల్లాడుతున్నారని ,ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని గాలికి వదిలేసిందని, ప ప్రైవేటు హాస్పిటల్స్ లో ఎక్కడ చూసినా జ్వర పీడితులు నానా అవస్థలు పడుతున్నారని ,ఐనా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉందని విమర్శించారు. కట్టడం పూర్తి అయినప్పటికీ ప్రభుత్వ నిధుల నిర్లక్ష్యంతో ఈ హాస్పిటల్ ఇంకా ప్రారంభించలేదని, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి, జిల్లా ముగ్గురు మంత్రులు వెంటనే జోక్యం చేసుకొని ఈ వంద పడకల హాస్పిటల్ ప్రారంభించడానికి కావలసిన నిధులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ఆర్భాటం తో హాస్పటల్ నిర్మాణం చేపట్టిందని, నిర్మాణం పూర్తయినప్పటికీ ప్రారంభించడానికి కావలసిన డాక్టర్లను నియమించ కుండా హాస్పటల్ కావలసిన ఎక్విప్మెంట్ను మంజూరు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ,స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి నిధులు మంజూరు చేయించాలని వెంటనే డాక్టర్లను నియమించాలని డిమాండ్ చేశారు .కోట్లాది రూపాయల ప్రజాధనం నిరుపయోగంగా పడి ఉందని దాన్ని ఉపయోగించాల్సిన బాధ్యత స్థానిక ప్రతినిధుల మీద ఆధారపడి ఉందని అన్నారు .కాబట్టి వెంటనే ఈ వంద పడకల హాస్పిటల్ ను ప్రారంభించాలని లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజల పక్షాన ఉద్యమం చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పడగల మధుసూదన్ రావు ,జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు చావా కిరణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మట్టా ప్రసాద్, వేంసూర్ మండల అధ్యక్షులు పర్సా రాంబాబు, జిల్లా మైనారిటీ మోర్చ ఉపాధ్యక్షులు షేక్ రహంతుల్లా, జిల్లా ఎస్సీ మోర్చ ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ నరేష్, సీనియర్ నాయకులు భీమిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, ఆచంట సుబ్రమణ్యం, చక్కా మధుసూదన రావు, పమ్మి నరసింహ రావు, చీకటి వసంత రావు, కార్తిక్ యాదవ్, శివా, బాణోత్ విజయ్, మిట్టపల్లి నాగ రాజు,శేషగిరిరావు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రైవేటు ఉపాధ్యాయులను గుర్తించాలి...



**సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 29:** అవార్డుల ప్రకటన కు ప్రైవేటు ఉపాధ్యాయులను గుర్తించాలని దివిజ ఫౌండేషన్ చైర్మన్ పటేల్ వంశీ రెడ్డి అన్నారు.ప్రభుత్వ పాఠశాల ల అనుమతి తో పాటు ప్రైవేటు పాఠశాలలకు విద్యా శాఖ అనుమతి ఇస్తుంది. విద్యార్థుల కోసం ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేస్తారని భావించారు.పాఠశాల,కళాశాల లో పని చేసే ఉపాధ్యాయులను గుర్తించి అవార్డు లను ప్రకటించాలని కోరారు. సెప్టెంబరు 5 న ప్రకటించే అవార్డు లో ప్రైవేటు ఉపాధ్యాయులను గుర్తించాలని కోరారు.ప్రభుత్వ పాఠశాల లో పని చేసే వారి అర్హత లు ప్రైవేటు ఉపాధ్యాయులకు ఉంటాయని సూచించారు. ఇటీవల నిర్వహించిన డిఎస్సి పరీక్ష లో ఫలితాలు ప్రకటించి ఉద్యోగాలు భర్తీ చేయాలని భావించారు.

## తెలుగు భాష జాతీయ క్రీడ దినోత్సవం వేడుకలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 29,** తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచలో తెలుగు శాఖ మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పద్మ అధ్యక్షతన రెండు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పద్మ మాట్లాడుతూ తెలుగు భాష గొప్పతనం గిడుగు రామ్మూర్తి వ్యవహారిక భాషకు చేసిన సేవలు కొనియాడారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని తెలుగు విభాగం సహాయ చార్యులు డాక్టర్ స్వరూపా రాణి మాట్లాడుతూ మాతృభాష తీయనైనది మధురమైనది తెలుగు భాష అతిపెద్ద వర్ణమాల కళ్ల వంటిది,పరాయి భాష కళ్ళజోడు వంటిదని గిడుగు రామ్మూర్తి వ్యవహారిక భాష పుట్టుపూర్వోత్తరాలు అన్ని విపులంగా వివరించారు. క్రీడా సహాయ చార్య లు పొట్ల పువ్వు శ్రీనివాస్ రావు మాట్లాడుతూ హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించు కొని మన కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకోవడం చాలా గర్వకారణంగా ఉందని అన్నారు. ”నా దేశాన్ని ముందుకు తీసుకెళ్లడం నా కర్తవ్యం” అన్న ధ్యాన్ చంద్ మాటల స్ఫూర్తితో విద్యార్థులందరూ క్రీడల్లో ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జై మాధవి హిందీ ఆచార్యులు టి అరుణ కుమారి పారేల్లి శ్రీనివాస్ కోటగిరి రాంబాబు శ్రీదేవి దీపిక విమల హారిక లీల సౌమ్య మరియు విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు.

# సింగరేణి విద్యాసంస్థల్లో విద్యార్థులను కాపాడండి....

- సింగరేణి విద్యా వ్యవస్థను అభివృద్ధి పరచండి....
- సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కాలేజీ లో ఎయిడెడ్ గ్రూపుల ను కాపాడండి ...
- ఎయిడెడ్ లెక్చరలను కాపాడండి....
- హైదరాబాదులో సింగరేణి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంని కలిసి వినతి పత్రం.
- అందించిన తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్....



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,ఆగస్టు 29,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో ఎంతో పేరు ప్రఖ్యాతలు ఉన్న కొత్తగూడెం సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో ఎయిడెడ్ గ్రూపులు కాలక్రమైన ఎత్తి వేయడం వలన కాలక్రమైన సీనియర్ లెక్చరర్లు వేరే కాలేజీకి వెళ్లిపోవడం వలన చాలా మంది విద్యార్థులు కాలేజీలో చేరకుండా ఎంతో అనుభవం కలిగిన సరియైన లెక్చరర్లు లేక విద్యార్థులు ఎవరు సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో చేరడం లేదని దయచేసి సీనియర్ లెక్చరులను కచ్చితంగా కంటిన్యూ చేస్తూ సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ లాభాపేక్ష లేకుండా ఎన్నో కోట్ల రూపాయలను సింగరేణి ద్వారా విద్యార్థులకు ఖర్చు పెడుతుందని దానికి తగ్గట్టు సీనియర్ లెక్చరుల ను ఎయిడెడ్ గ్రూపులో విద్యార్థులను సెక్షన్లను కచ్చితంగా ప్రతి సంవత్సరం అందులో ఎయిడెడ్ సెక్షన్లలో విద్యార్థులు చేరేలా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని లేకపోతే ప్రతి సంవత్సరం ఎయిడెడ్ గ్రూపులు విద్యార్థులు లేక ప్రతి సంవత్సరం ఒక్కొక్క సెక్షన్ ఎత్తివేయడం వలన చాలా అన్యాయం జరుగుతుందని దీని వల్ల సీనియర్ లెక్చరర్లు వేరే కాలేజీల లోకి వెళ్లిపోవడం వలన అనేక మంది విద్యార్థులు మన కాలేజీ వైపు రాక సరైన లెక్చరర్లు లేరని విద్యార్థులు మన కళాశాలలో చేరకుండా ప్రవేట్ కాలేజీల వైపు మొగ్గు చూపుతున్నారని వెంటనే చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం ప్రత్యేక దృష్టి వహించి ఎయిడెడ్ గ్రూపులను ఎయిడెడ్ సెక్షన్లను ప్రతి సంవత్సరం రెన్యువల్ చేయాలని ఎట్టి పరిస్థితుల్లో ఎయిడెడ్ లెక్చరర్ లను వర్క్ లోడ్ లేదని సీనియర్ లెక్చరర్ లను ప్రభుత్వానికి సరెండర్ చేయొద్దని విద్యార్థుల సంఖ్య పెంచడం కోసం కాలేజీ అటాచ్డ్ హాస్టల్ అనుమతులు వెంటనే తీసుకురావాలని 15 సంవత్సరాల నుంచి తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం పేద ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థుల కోసం కాలేజీ అటాచ్డ్ హాస్టల్ పర్మిషన్ తీసుకురావాలని ప్రయత్నాలు చేస్తుంటే కొంతమంది జిఎంలు కావాలని పేద వర్గాలకు విద్య అందకుండా విద్యార్థులు మెస్ చార్జీలను చేతి నుంచి డబ్బులు ఖర్చు పెట్టుకునే విధంగా బలహీన వర్గాలకు విద్యను అందకుండా చాలా ఖర్చుతో కూడుకున్నట్టు సింగరేణి విద్యాసంస్థల లో సింగరేణి ఎడ్యుకేషన్ జిఎం విద్య అధికారులు కుళ్లు కుతంత్రాలు చేస్తున్నారని వెంటనే చైర్మన్ ప్రత్యేక దృష్టి వహించి సింగరేణి విద్యా సంస్థల్లో క్రమ శిక్షణ పర్యవేక్షణ మహిళల పట్ల పరి రక్షణ విద్యార్థినిల పట్ల అసభ్య ప్రవర్తన వీటన్నిటి పైన సమగ్రమైన విచారణ నిర్వహించి పేద నిరుపేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు ఉచిత విద్య అందేలాగా కళాశాలన్నిటిని విద్యా సంస్థలన్నిటిని అభివృద్ధి చేయాలని తద్వారా మంచి మంచి సీనియర్ లెక్చరుల ను రిక్రూట్మెంట్ చేసుకోవాలని ఎంతో హై ఎడ్యుకేషన్ క్వాలిఫికేషన్ ఉన్న లెక్చరర్లను రిక్రూట్మెంట్ చేసుకోవాలని రికమండేషన్లకు పైరవీలకు తావు లేకుండా బోధన బోధన ఇతర సిబ్బంది ఉద్యోగాల ని భర్తీ చేయాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ ప్రత్యేకంగా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కి విజ్ఞప్తి చేశారు.

# దొంగతనం కేసులో నలుగురికి జైలు శిక్ష.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 29,** దొంగతనం కేసులో నలుగురికి జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం మూడవ జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వి. శివ నాయక్ గురువారం తీర్పు చెప్పారు. కేసు పూర్వాపరాలిలా... పాల్వంచ టౌన్ కు చెందిన కేటీపీఎస్ ఉద్యోగి అర్రగడ్డ శ్రీనివాసరావు 2018 జూలై 22న కుటుంబ సభ్యులతో హైదరాబాద్కు వెళ్లి జూలై 25న తిరిగి వచ్చి చూడగా ఇంటికి తాళం పగలగొట్టి ఉన్నది లోపలికి వెళ్ళాలి చూడగా బీరువాతాళం పగలగొట్టి సామాన్లు చంద్రబాబు గా ఉన్నవి. బంగారు బ్రాస్లెట్ 10. 5 గ్రాములు, చేవి దుద్దులు ఐదు గ్రాములు మొత్తం విలువ రు.42, 000/- గుర్తు తెలియని దొంగలు దొంగలించారని పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం రమేష్ కేసు నమోదు చేసుకున్నారు. దర్యాప్తులో భాగంగా అప్పటి కొత్తగూడెం టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి. గోపి తన కేసులు దర్యాప్తు చేస్తున్న క్రమంలో పాల్వంచ మొండి కట్టకు చెందిన పొన్నాల శివశంకర్, 2) బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర కు చెందిన జక్కుల వెంకన్న,3) పాల్వంచ ఇందిరా కాలనీకి చెందిన బానోతు ప్రశాంత్,4) భద్రాచలం ఏ ఎస్ ఆర్ కాలనీ చెందిన వాడేపల్లి రమేష్ లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లో పరిధిలో కేసులు నమోదు అయినవని పాల్వంచ టౌన్ కు సంబంధించి ఈ ఫిర్యాదుదారు అరగడ్డ శ్రీనివాసరావుకు సంబంధించిన బంగారు నగలు ఆ నలుగురి వద్ద రికవరీ చేయగా, దర్యాప్తు అనంతరం పాల్వంచ టౌన్ ఎ.స్సై. ఎం. రమేష్ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో ఐదుగురు సాక్షుల విచారణ అనంతరం నలుగురిపై దొంగతనం నేరం రుజువు కాగా, నలుగురికి పది నెలల కారగార శిక్ష మరియు నలుగురికి వేయి రూపాయల చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసెక్యూషన్ తరఫున ఏపీపిఓ ఎన్.లావణ్య నిర్వహించారు. లైజాన్ ఆఫీసర్ ఎస్. కె. ఘని (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పాల్వంచ టౌన్ పిసి జి. భాస్కర్ లు సహకరించారు.



# పెద్దిపల్లి ఆదివాసి గ్రామంలో సింగరేణి ఉచిత వైద్య శిబిరం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 29,**
సింగరేణి సేవ సమితి మరియు సింగరేణి వైద్య, ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో మణుగూరు మండలం తిర్లాపురం పంచాయితీ పరిధిలోని పునరావాస ఆదివాసీ గ్రామమైన పెద్దిపల్లి గ్రామంలో ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ఆదేశం మేరకు గురువారం సింగరేణి ఉచిత వైద్య శిభిరం నిర్వహించబడినది.

సింగరేణి ప్రాజెక్ట్ ప్రభావిత పునరావాస గ్రామమైన పెట్టిపల్లి గ్రామంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఈ వైద్య శిబిరంలో స్త్రీ, పురుషులు, వృద్ధులు అధిక సంఖ్యలో విచ్చేసినారు. ఈ వైద్య శిభీరం లో మొత్తం 75 మందికి దగ్గు, జ్వరాలు, చర్మ వ్యాధులు, కీళ్ల నొప్పులు తదితర వ్యాధుల నివారణకు గాను ఉచితంగా మందులు ఇచ్చారు. ఈ సందర్భంగా పెద్దిపల్లి గ్రామంలోని నివాసాలు మరియు వీధులలో దోమల నివారణకు దోమల మందు పిచికారి చేయడం తో పాటు కాలువలలో రోడ్డుకు ఇరు వైపుల బ్లీచింగ్ పౌడర్ చల్లరు. వ్యాధుల బారిన పడకుండా గృహ మరియు వ్యక్తిగత పరిశుభ్రత తప్పక పాటించవలసిన ఆవశ్యకత పై సింగరేణి వైద్యులు పెద్దిపల్లి గ్రామస్తులకు సింగరేణి వైద్యులు డా. శేషగిరి రావు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామస్తుల కు, చిన్నారులకు డా. శేషగిరి రావు బన్ రొట్టెలు తమ సొంత ఖర్చుతో అందజేయడం తో పాటు ఉచితంగా మాస్కుల పంపిణీ కూడా చేశారు.

ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ స్టాఫ్ నర్స్ రత్న కుమారి, సానిటరీ ఇన్స్పెక్టర్ రామ రావు, ఆసుపత్రి సిబ్బంది రాము, విజయ్, ఆశ వర్కర్ రోజా, గ్రామ పెద్ద భీమయ్య, సేవ కో ఆర్డినేటర్ కె. వీ.మారేశ్వర రావు, మాజీ సేవ కో ఆర్డినేటర్ యం.డి యూసఫ్, పెద్ద సంఖ్యలో పెద్దిపల్లి గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 29,** కాకతీయ యూనివర్సిటీ ప్రకటించిన 2వ, 4వ సెమిస్టర్ డిగ్రీ పరీక్ష ఫలితాలలో భద్రాచలం పట్టణానికి చెందిన శ్రీ సాయి డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యంత మెరుగైన ప్రతిభను కనబరిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన 4వ,2వ సెమిస్టర్ విద్యార్థుల్లో ఓ.సోనీ సరియు యమ్. సి.సియస్ (8.98), బి.దీపిక యమ్.పి.సియస్ (8.88), డి.వేద వర్శిత బి.కామ్( 8.76). సి.హెచ్ సాగరిక బి.కామ్(8.67) వై.గగన బి.జెడ్.సియస్(8.43),బి.అరవింద్ రెడ్డి బి.జెడ్.సి(8.43), షేక్.నజీమా బేగం యమ్.పి. సియస్ (8.11). తదితర విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టరులు కందుల రవికుమార్, సిద్దార్థ శ్రీనివాసరావు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బాలాజీ సింగ్, వైస్ ప్రిన్సిపాల్ డి.నరేష్ కుమార్, అకడమిక్ ఇంచార్జ బి.రఘు విద్యార్థులను అభినందించారు.

## బషీర్ బాగ్ అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలి.

- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 29,**
2000 సంవత్సరం ఆగస్టు 29న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో నాటి తెలుగుదేశం ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో బషీర్బాగ్ వద్ద జరిగిన పోలీస్ కాల్పుల్లో వీర మరణం పొందిన అమరవీరులు సత్తెనపల్లి రామకృష్ణ , విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి ల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు ముందుకు తీసుకుపోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. పార్టీ భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బండారు చంద్రరావు కార్యాలయంలో బషీర్బాగ్ అమరవీరుల వర్ధంతి శుభాకాంక్షలు జరిగింది. ముందుగా అమరవీరుల చిత్రపటానికి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టి తమ ప్రాణాలను సైతం అర్పించిన వీరోచిత పోరాటం విద్యుత్తు సంస్కరణలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటమని అన్నారు. నాడు జరిగిన ఆ పోరాట ఫలితమే నీటి వరకు పాలకులు విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకురావడానికి సాహసించలేక పోయారని అన్నారు. నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కేంద్ర విద్యుత్ సవరణ చట్టం తీసుకువచ్చి రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను కాలరాయ చూస్తుందని, మోటర్లకు మీటర్లు పెట్టే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చే విద్యుత్ సవరణ చట్టం వల్ల ప్రజలపై తీవ్ర భారాలు మోపబడతాయని దీనికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేని పక్షంలో ప్రజాపోరాటాలు తప్పవని హెచ్చరించారు. విద్యుత్తు పోరాటంలో అసువులు బాసిన బషీర్బాగ్ అమర వీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి, కారం పుల్లయ్య పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, వై వెంకట రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో భక్తి శ్రద్ధలతో చండీయాగం దర్శించుకున్న ఏరియా జిఎం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 29,మణుగూరు ఏరియా కొండాపురం భూగర్భ గనిలో కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చండీయాగం సందర్భంగా గురువారం ఏరియా జిఎం శ్రీ దుర్గం రామచందర్ ఆలయాన్ని సందర్శించి అమ్మ వారిని దర్శించుకున్నారు. గనిలో పనిలో అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఉద్యోగులందరూ సమిష్టిగా ఆధ్యాత్మిక చింతనతో చండీయాగం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవడం అభినందనీయమని ఆయన ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ ఓ టు జి ఎం డి శ్యాంసుందర్ , కొండాపురం భూగర్భ గని ప్రాజెక్ట్ అధికారి పి వీరభద్రరావు ,మణుగూరు ఓసి ప్రాజెక్టు అధికారి బి శ్రీనివాస చారి ,ఏరియా ఇంజనీర్ ఆర్ శ్రీనివాస్ ,ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రామారావు ,గని మేనేజర్ బైరెడ్డి వెంకటేశ్వర్లు, మణుగూరు ఓసి మేనేజర్ బి రాజేశ్వరరావు, అధికారులు భాస్కర్, రామకృష్ణ, డివైపిఎం పి బి అవినాష్, కార్మిక సంఘాల నాయకులు కార్మికులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అనంతసాగర్ నుండి అక్రమ కల్పరవాణా






సీ కే న్యూస్ చేగుంట ఆగస్టు 29 రిపోటర్ (కొండి శ్రీనివాస్)
మెదక్ జిల్లా చేగుంట మండల్ పరిది లోని అన్నతసాగర్ గ్రామం లో గుట్టు చప్పుడు కాకుండా గ్రామంలో చుట్టుపక్కల ఉన్న చెట్లను అక్రమంగా నరికి వేస్తూ , చేగుంట లో ఉన్న జీవిక ఇండస్ట్రీ కంపెనీకి కలప రవాణా తరలిచడం జరిగింది, గ్రామస్తులు మాట్లాడుతూ ఇప్పిటికైనా అక్రమ కలప రవాణా ను అరికట్టి గ్రామం లో పర్యావరణ,పచ్చదానం కాపాడి పెంపొదించాలని గ్రామస్తులు కోరారు. చేగుంట మండల కేంద్రంలో. ఉన్న జీవిక.కంపనికి .కల్పను. తరలిస్తున్నారు గ్రామ కార్యదర్శి మాట్లడుతూ. గ్రామ పర్మిషన్ తీసుకోకుండానే. వారు అక్రమాలకు పాల్పడ్డ. వారి పైన చర్యలు తీసుకోవాలని గ్రామ కార్యదర్శి కోరారు

## ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా పేద ప్రజలను రైతులను మోసం చేస్తున్నది కాంగ్రెస్ పార్టీ

బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శిచిలుకూరి రమేష్




సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్ హాతిరాం నాయక్ :
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గజూలూరుపాడు లో బిజెపి మండల సమావేశం నిర్వహించడం జరిగి
నది ఈ సమావేశంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కా%ఖ%ర్యదర్శి చిలుకూరి రమేష్ మాట్లాడుతూ బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం సెప్టెంబర్ 2న ప్రారంభం అవుతున్నది, బిజెపి ప్రపంచంలో కల్లా అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీగా గతంలోనే నమోదైనది నీతి నిజాయితీగా ఉండే బిజెపి పార్టీలో చేరడానికి ప్రజలు ఎంతో ఉత్సాహం చూపుతున్నారని ప్రతి పోలింగ్ బూతులు 200 మంది సభ్యులు కంటే ఎక్కువగా సభ్యత నమోదు చేయాలని అన్నారు,
కాంగ్రెస్ పార్టీ రైతులకు ఆగస్టు 15 లోపు ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తానని ఈరోజు వరకు కూడా రైతులను మాఫీ చేయకుండా రేషన్ కార్డు లేకపోతే యాప్ లో కుటుంబ నిర్ధారణ చేసుకోవాలని , రెండు లక్షల దాటిన రైతులందరూ కూడా పై డబ్బులు కడితేనే ఇస్తామని, పహాని నక్కల మీద రుణం కు మాఫీ లేదని ,2018 కంటే ముందున్న అప్పుకు సంబంధం లేదని రైతుల్ని ముప్పతిప్పలు కాంగ్రెస్ ప్రభుత్వం పెడుతున్నది, పెట్టుబడి సాయం రైతులకు ఎకరానికి 15000 రూపాయలు జూన్ నెలలో ఇవ్వాల్సింది ఆగస్టు నెల కూడా అయిపోతుంది ఇంతవరకు ఇవ్వలేదు, కౌలు రైతులకు ఎకరానికి 15000 రూపాయలు ఇస్తానన్నారు ఇవ్వలేదు, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12,000 రూపాయలు ఇస్తామన్నారు ఇంతవరకు ఇవ్వలేదు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 4000రూపాయలు ఇస్తానన్నారు ఇంతవరకు ఇవ్వలేదు, వృద్ధులకు 4000 రూపాయలు పెన్షన్ ఇస్తామన్నారు ఇవ్వలేదు, దళిత బందు , గిరిజన బందు ఇంతవరకు ఇవ్వలేదు, కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో అన్ని వర్గాలకు హామీలు ఇచ్చి మోసం చేసినది, గారడి మాటలతో ప్రజల్ని మభ్యపెడుతున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెబుతారని కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్, జిల్లా నాయకులు నున్న రమేష్, బిజెపి మండల అధ్యక్షుడు సిరిపురపు ప్రసాద్, బిజెపి మండల కార్యదర్శి భూక్య రమేష్, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి సిరిపురపు పుల్లారావు, నర్వ నేని కృష్ణ, వెంకటేశ్వర్లు వందనపు సుబ్బు కిరణం బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పంచాయతీ ఓటర్ జాబితా రూపకల్పనకు పటిష్ట చర్యలు.

- రాష్ట్ర ఎన్నికల కమీషనర్ సి.పార్థసారథి.
- పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ కేంద్రాల గుర్తింపు.
- పంచాయతీ ఎన్నికల సన్నద్ధతపై అన్ని జిల్లాల కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఆగస్టు :పంచాయతీ ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించాలని రాష్ట్ర ఎన్నికల కమీషనర్ సి.పార్థసారథి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర ఎన్నికల కమీషనర్ సి.పార్థసారథి హైదరాబాద్ నుండి పంచాయతీ ఎన్నికల నిర్వహణ సన్నద్ధత పై అన్ని జిల్లాల కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, అదనపు కలెక్టర్లు డి వేణు గోపాల్, విద్య చందన లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా రాష్ట్ర రాష్ట్ర ఎన్నికల కమీషనర్ సి.పార్థసారథి మాట్లాడుతూ, జిల్లాలోని గ్రామ పంచాయతీలలో వార్డుల వారీగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తూ ఫోటోతో కూడిన ఓటర్ జాబితా రూపకల్పన చేయాలని అన్నారు. ఓటరు జాబితా నుంచి గ్రామ పంచాయతీ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వార్డుల వారీగా కట్టు దిట్టంగా నిర్వహించాలని ఆయన సూచించారు. ఎన్నికల నిర్వహణకు గ్రామంలోని వార్డుల వారీగా అవసరమైన మేర పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని అన్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన మేర సిబ్బందిని గుర్తించి వారి వివరాలను అందజేయాలని, రిటర్నింగ్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులుగా విధులు నిర్వహించే వారికి అవసరమైన శిక్షణ అందించేందుకు వీలుగా ప్రతి జిల్లా నుంచి 10 మంది రీసోర్స్ పర్సన్ ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి శిక్షణకు పంపాలని అన్నారు.
ఈ వీడియో కాన్ఫరెన్సు లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య , జడ్పీ సీఈవో చంద్రశేఖర రావు, డిపిఓ చంద్రమౌళి, ఎలక్షన్ సెల్ సూపర్డెంట్ ధారా ప్రసాద్, డి.ఎల్.పి సుధీర్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

## వెంకటేశ్వర కాలనీలో కమ్యూనిటీ హాల్ కు భూమి పూజ ప్రారంభోత్సవం.

- డిసిసి అధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి సౌజన్యంతో.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు 29.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలోని వెంకటేశ్వర నగర్ కాలనీలో.
ఈరోజు మాజీ జెడ్పిటిసి వాకిటి పద్మా ఆనంత్ రెడ్డి కమ్యూనిటీ హాల్ కు భూమి పూజ నిర్వహించి ముగ్గు పోసినారు. మరియు వెంకటేశ్వర కాలనీలోని గణేష్ మండపం కోసము యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మరియు వెంకటేశ్వర కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు వాకిటి అన%శీ%త్ రెడ్డి సొంత నిధులతో గణేష్ మండపం కు భూమి పూజ చేసినారు. మీడియాతో మాట్లాడుతూ వెంకటేశ్వరకాలనీ అభివృద్ధికి కావాల్సిన నిధులు ఎమ్మెల్యే ద్వారా తీసుకొచ్చి కాలనీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని మాట్లాడినారు.
ఈ కార్యక్రమంలో జేల్లా నరేందర్ కార్యదర్శి సభ్యులు సుధాకర్రెడ్డి హౌసింగ్ ఏఈ సందీప్ రెడ్డి మోహన్ హరి నరసింహ కాలనీ సభ్యులు పెద్దలు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా తెలుగు భాష దినోత్సవ వేడుకలు



పలమనేరు నియోజకవర్గం, ఆగస్టు 28, సి కె న్యూస్ : తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకొని, పలమనేర్ పట్టణంలోని, శ్రీ చైతన్య స్కూల్ నందు, ఘనంగా గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి మరియు తెలుగు భాష దినోత్సవాన్ని విద్యార్థులు మరియు అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో, సాంస్కృతిక కార్యక్రమాలతో, తెలుగు తల్లి వేషధారణలతో, అత్యంత వైభవంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.... తెలుగు భాష అత్యంత ప్రాచీన ప్రాచీనమైనదని, అటువంటి భాష ఈరోజు కనుమరుగైపోతుండడం, బాధ కలిగించే అంశం అని, తెలుగు భాషను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, పదో శతాబ్దం నుండి తెలుగు వెలుగుతూనే ఉందని, సంస్కృతము నుండి అత్యంత ఎక్కువ రచనలు తెలుగులోకి అనువదించబడ్డాయని, అటువంటి గొప్ప భాషను, ఈరోజు చులకనగా చూడడం భావ్యం కాదని, తెలుగులో మాట్లాడాలంటే నామోషీగా భావిస్తున్న వారు అభావాన్ని విడిచి పెట్టాలని, మాతృభాష స్పష్టంగా మాట్లాడి, రాయగలిగితే ప్రపంచంలోని ఏ భాషనైనా అవలీలగా నేర్చుకోవచ్చని, కన్నడ తమిళ్ వారు వారి భాషలో మాట్లాడడం గొప్పగా భావిస్తారని మనం తెలుగులో మాట్లాడటం మాట్లాడడానికి ఎందుకు ఇబ్బంది పడుతున్నాము అర్థం కావడం లేదని, నన్నయ, తిక్కన, ఎర్రన, శ్రీనాథుడు తెలుగు భాషకు ఎంతో సేవ చేశారని, గిడుగు రామ్మూర్తి పంతులు అదే కోవలోకి వస్తారని, ఆయన జయంతి రోజు తెలుగు భాష దినోత్సవం జరుపుకోవడం అత్యంత సంతోష దాయకమని, ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, విద్యార్థులు ఉత్సాహంతో తమ ప్రసంగాలను కొనసాగించారు. సాంస్కృతిక కార్యక్రమాలతో, మా తెలుగు తల్లి గీతాలాపనతో, అత్యంత వైభవంగా తెలుగు భాషా దినోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏజీఎం జి. సురేష్ ఆర్ ఐ చక్రధర్ ముఖ్య అతిథులుగా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాని, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి వర్గంలో లంబాడాలకు స్థానం కల్పించాలి






- అర్హుడైనవైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు మంత్రి పదవి ఇవ్వాలి
- జూలూరుపాడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్

సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్ హాథిరాం నాయక్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలం రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణలో %యా% లంబాడా సామాజిక వర్గం నుంచి ప్రజాదరణ కలిగిన బలమైన నాయకుడు లివైరా నియోజకవర్గ శాసన సభ్యులు మలోత్ రాందాస్ నాయక్ పేరు ను అధిష్టానం పరిశీలించాలని పరిశీలించి రాందాస్ నాయక్ కి మంత్రి పదవి ఇవ్వాలని జూలూరుపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ అధిష్టానానికి విన్నవించుకున్నారు..దీనిపై పూర్తి స్పష్టత రావాలని.పార్టీ కి విధేయత గా పనిచేసాడని కష్టకాలంలో పార్టీ కి భారీ బూస్ట్ ఇచ్చారని వివాద రహితుడిగ పేరుంది...దానికి తోడుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అండదండలు తో పాటు జిల్లా మంత్రులు తుమ్మల,పొంగులేటి,రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి ,జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్,పోట్ల నాగేశ్వరరావు, గార్ల తో సన్నిహితంగా ఉంటూ ఉమ్మడి ఖమ్మం జిల్లా లో దాదాపుగా 35 సంవత్సరాలు గా రాజకీయ అనుభవం మరియు లంబాడా సామాజిక వర్గంలో బలమైన నాయకుడిగా పేరుంది.. ఏమైనా అవకాశం ఉంటే %యా% లంబాడా సామాజిక వర్గం నుంచి రాందాస్ నాయక్ పేరు ని పరిశీలనా లో ఉండాల నీ.మంత్రి పదవి రాని తరుణం లో ప్రభుత్వ విప్ ఇవ్వాలని జూలూరుపాడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ కోరారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి



సి కె న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్ హాథిరాం నాయక్ : భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా వైరా నియోజవర్గం జూలూరుపాడు మండలం మాచినేని పేట గ్రామ పరిధిలో ( లాకావత్ సరేష్ -(శ్రీ చందన) గార్ల వివాహ మహెూత్సవానికి రిసెప్షన్ వేడుకలకు హాజరై నూతన వధువు వరులను ఆశీర్వదించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకురి మధుసూదన్ రావు ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు, నర్వనేని పుల్లారావు, ఎల్లంకి చిన్న నాగేశ్వరావు, లకావత్ లచ్చు నాయక్,పోతురాజు నాగరాజు, మోదుగు రామకృష్ణ , చందర్ , లాకావత్ రమేష్, బాల్య,పెద్దలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొనడం జరిగింది

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మద్దెలమ్మ తల్లికి ఘనంగా బోనాల వేడుకలు.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 29.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం అధ్యక్షులు ఐటిపాముల రవీందర్ మరియు పద్మశాలి సంఘం సభ్యుల ఆధ్వర్యంలో.
ఈరోజు అంగరంగ వైభవంగా మద్దెలమ్మ తల్లికి ఘనంగా బోనాలు భక్తిశ్రద్ధలతో సమర్పించినారు.
పద్మశాలి సంఘం కుటుంబ సభ్యులు ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి కుంకుమార్చన కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.
వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఐటిపాముల బ్రదర్స్ ఏర్పాటు చేసినారు.
ఈ కార్యక్రమంలో ఐటిపాముల ప్రభాకర్ ఐటిపాముల కుమార్ ఐటి పాముల సత్యనారాయణ రాపోలు శ్రీనివాస్ .సాయిని యాదగిరి .గంజి నారాయణ . డాక్టర్ నామాల రవి. దొంత శంకరయ్య. తవుట రాములు .వెంకటేశం నామాల జగన్ . విగ్నేష్ మరియు పద్మశాలి సంఘం కుటుంబ సభ్యులు కుల పెద్దలు అందరూ పాల్గొని బోనాలు సమర్పించినారు.
అధ్యక్షులు ఐటిపాముల రవీందర్ మీడియాతో మాట్లాడుతూ.
మా ద్దేలతల్లి కి బోనాలు ఘనంగా సమర్పించినామని అందుకు సహకరించిన మరియు కుల పెద్దలకు పద్మశాలి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

# ఘనంగా కొల్లాపూర్ పీజీ సెంటర్ లో తెలుగు భాషా దినోత్సవం





**సీకే న్యూస్ ప్రతినిధి కొల్లాపూర్ ఆగస్టు 29:** కళాశాల విద్యార్థులతో పాలమూరు యూనివర్సిటీ తెలుగు శాఖ అధ్యక్షురాలు డాక్టర్.ఎన్. సంధ్యారాణి కొల్లాపూర్ పట్టణ పరిధిలో ఉన్న పాలమూరు యూనివర్సిటీ పీజీ సెంటర్ కొల్లాపూర్ లో తెలుగు భాషా దినోత్సవాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మార్క్ పోలోనియస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ,అలాగే కళాశాలలో విద్యార్థులకు జరుగుతున్న ప్రాజెక్ట్ వర్క్ ను చూడడానికి ప్రాజెక్టు వర్క్ ఎక్స్టర్నల్ ఎగ్జామినర్ గా గురువారం పాలమూరు యూనివర్సిటీ తెలుగు శాఖ అధ్యక్షురాలు డాక్టర్ ఎన్. సంధ్యా రాణి హాజరయ్యారు అనంతరం కళాశాల ప్రిన్సిపల్ యూనివర్సిటీ తెలుగు శాఖ అధ్యక్షురాలు ఎన్.సంధ్యా రాణి మాట్లాడుతూ తెలుగు వ్యవహారిక భాష పితామహుడు గిడుగు రామమూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాష తెలుగు భాష దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అలాగే ఆయన గొప్పతనాన్ని పాలమూరు యూనివర్సిటీ విద్యార్థులకు వివరించారు, అలాగే ప్రాజెక్ట్ అనంతరం విద్యార్థులకు సాహిత్యం పట్ల పలు సూచనలు ఇచ్చారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ యూనివర్సిటీ తెలుగు శాఖా అధ్యక్షురాలు కళాశాల ఆవరణలో పూల మొక్కలను నాటారు. కళాశాల విద్యార్థులు ముఖ్య అతిథులుగా విచ్చేసిన యూనివర్సిటీ అధ్యక్షురాలిని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మార్క్ పోలోనియస్, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## వృద్ధాప్య వైద్య శిబిరం విజయవంతం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 29,** భద్రాచలం ప్రభుత్వ యునాని వైద్యశాల ఆధ్వర్యంలో టెంపుల్ ఏరియా లో జిల్లా ఆయుష్ ప్రోగ్రాం మేనేజర్ మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో వృద్ధాప్య వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డా. రాజేందర్ రావు శిబిరనికి హాజరైన 50 మంది రోగులని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వృధాప్య వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ ఈ వైద్య శిబిరంలో ఫార్మసిస్ట్ కృష్ణవేణి, విజయ్ కుమార్ పాల్గొన్నారు.


## వర్ర చెన్నారెడ్డి డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



**పలమనేరు, ఆగస్టు 29, సి కె న్యూస్.** వర్ర చెన్నారెడ్డి డిగ్రీ కళాశాలలో, తెలుగు భాషా దినోత్సవంను పురస్కరించుకొని, కళాశాల ప్రిన్సిపల్ బాబు అధ్యక్షతన, తెలుగు విభాగం ఆధ్వర్యంలో, ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రిన్సిపాల్ బాబు మాట్లాడుతూ.... ప్రస్తుత సాంకేతిక యుగంలో, మనం మాతృభాష అయిన, తెలుగు ద్వారానే, ఏ విషయాన్ని అయినా త్వరగా నేర్చుకోగలుగుతామని, మన మాతృభాషపై, మనం పట్టు సాధిస్తేనే, పరభాషలో కూడా ప్రావీణ్యం సాధించగలరని, ముఖ్యంగా శాస్త్ర, సాంకేతిక రంగాలలో ప్రగతిని, నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి, మాతృభాష మూలమని పేర్కొన్నారు. తెలుగు విభాగాధిపతి వాసు

మాట్లాడుతూ.... ఇంట గెలిచి రచ్చ గెలవమన్నారు పెద్దలు. అలాగే, మనకు ప్రస్తుత పోటీ ప్రపంచంలో, పరభాషలు అవసరమే, కానీ, మనం పర భాషలో పట్టు సాధించాలంటే, మాతృభాషలో పట్టు సాధిస్తేనే, పరభాషలో ప్రావీణ పొందగలమని, తెలుగు భాషలోని కమ్మదనం, మాధుర్యాన్ని మనం మరువకూడదని, స్వదేశీలే కాకుండా, విదేశీయులు కూడా కీర్తించిన మన భాషలోని గొప్పతనం ను, మనం మరిచిపోవడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, వివిధ అంశాలలో నిర్వహించిన, పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు, బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, వైస్ ప్రిన్సిపాల్ షణ్ముగం, చిదంబరం, వెంకటేష్, బాబు మరియు ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉస్మానియా యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం హెడ్ గా చందేపల్లి ముద్దు బిడ్డ ప్రొఫెసర్ ఎర్ర జహంగీర్







**సి కే న్యూస్ (సంపత్ )ఆగస్ట్ 29:** మోటకొండూర్ మండలంలోని చందేపల్లి గ్రామానికి చెందిన ఎర్ర జహంగీర్ ఉస్మానియా యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు.

ఉస్మానియా యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం హెడ్ ( అధిపతి ) గా నేడు ప్రొఫెసర్ వై జహంగీర్ ( మాదిగ ) పదవి బాధ్యతలు స్వీకరించారు. 50 ఏళ్ల ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రలో దళిత ముద్దుబిడ్డ దళిత వర్గాల మార్గదర్శకులు ఎర్ర జహంగీర్ మాదిగ మొట్టమొదటిసారిగా ఉస్మానియా యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం హెడ్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నా సీనియర్ ప్రొఫెసర్లు మరియు ప్రొఫెసర్లు మరియు నా సహెూద్యోగులందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను అని అన్నారు. బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం హెడ్ గా నియమితులవడం నాకు ఒక గొప్ప అవకాశం భావిస్తునని అని, నా విభాగానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. అనుబంధ కళాశాలలు మరియు రీసెర్చ్ స్కాలర్లు మరియు విద్యార్థుల అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం హెడ్ గా ప్రొఫెసర్ వై జహంగీర్ మాదిగ నియామకం కావడంతో చందేపల్లి గ్రామంలోని పెద్దలు, యువకులు, గ్రామస్తులు అందరూ సంతోషం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.

## నేడు సుంకిశాల గ్రామంలో. రేణుకఎల్లమ్మ . ఓనమైమ్మ అమ్మవారి నూతన విగ్రహాలు ప్రతిష్టాపన.



విగ్రహాల దాత డాక్టర్ ఉపేందర్ గౌడ్ శ్రీలత గార్ల సహకారంతో.

**సి కె న్యూస్ వలిగొండ మండలం, ప్రతినిధి బాలరాజు ఆగస్టు 29.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో .

తేదీ శుక్రవారం.30/8/ 2024 రోజున ఉదయం 8 గంటల నుండి 1:00 వరకు గ్రామములో నూతన అమ్మవారి విగ్రహాల ప్రతిష్టాపన జరుగుతుంది.

విగ్రహాల దాత డాక్టరు ఉపేందర్ గౌడ్ శ్రీలత గార్ల సహకారంతో . రేణుక ఎల్లమ్మ మరియు ఓనమైసమ్మ

విగ్రహాలు గౌడ కులస్తులు అందరూ కలసి విగ్రహాల ప్రతిష్టాపన వైభవంగా జరిగిన తరువాత.

సాయంత్రం నాలుగు గంటలకు శ్రీ కంఠమహేశ్వర స్వామి కి బోనాలు గౌడ సంఘం ఆధ్వర్యంలో.

గౌడ కుటుంబ సభ్యులు. బోనాలు సమర్పించాలని కోరుతున్నారు .

ఇట్లు గౌడ సంఘం సుంకిషాల.

## సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులు లబ్ది దారులకు పంపిణీ చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 29,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు, కరకగుడెం మండలం, కి చెందిన సి.ఎం.ఆర్.ఎఫ్ లబ్ధిదారులకు 2,45,000 లక్షల రూపాయల సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు అందజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు పాయం వెంకటేశ్వర్లు. ఈ యొక్క కార్యక్రమం లో,కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## పురి గుడిసె కాలిపోయిన వారికి నిత్యావసర వస్తువులు మరియు ఆర్థిక సహాయం.

- భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా ఆర్థిక సహాయం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 29,** దుమ్ముగూడెం మండలం మంగవాయిగూడెంలో కారం పుల్లయ్య పురి గుడిసె కాలిపోయిన ఇబ్బందులు పడుతున్న వారికి రెడ్ క్రాస్ సొసైటి ఆఫ్ భద్రాచలం వారు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా నిత్యావసర వస్తువులు మరియు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటప్పయ్య , ఎండి నవాబ్, తిప్పిన సిద్దులు, యోగి నారాయణ, వెంకట్ రెడ్డి, మండల నాయకులు కిసాన్ కేత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దరిశి వెంకట సాంబశివరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లంక అబ్బులు , సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుంజా శ్రీనివాసరావు, కాంగ్రెస్ డివిజన్ సేవల అధ్యక్షులు పిలక వెంకటరమణారెడ్డి , యువజన నాయకులు కోడి చంటి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పూజారి సూర్య చందర్రావు, వెంకయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు...

## ధరావత్ అనసూర్యమ్మ దశ దిన కర్మలకు హాజరైఘన నివాళు లు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి



**సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హాథిరాం నాయక్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

వైరా నియోజవర్గం జూలూరుపాడు మండలం ( వెంగన్నపాలెం) గ్రామంలో మాజీ వార్డు మెంబర్ ధరావత్ అనసూర్యమ్మ దశ దిన కర్మలకు హాజరై పూలమాలవేసి ఝునినివాళు లు అర్పించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు ఉద్యమకారుడు వేల్పుల నర్సింహారావు, నర్వనేని పుల్లారావు, ఎల్లంకి చిన్న నాగేశ్వరావు,పోతురాజు నాగరాజు, మోదుగు రామకృష్ణ, భూక్య ప్రసాద్, ,గ్రామస్తులు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు

## పట్టు వస్త్ర అలంకరణ మహెూత్సవంలో పాల్గొన్న ప్రముఖులు



**సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 29:** రాజపేట మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన సుంకే సునిత, నరసింహులు కుమార్తె రష్మిత నూతన పట్టు వస్త్రాలంకరణ మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మీర్పేట్ మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య కుటుంబ సమేతంగా హాజరై,ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు మరియు కాల్వపల్లి మాజీ సర్పంచ్ గుంటి శ్రీనివాస్, రామచంద్రపూర్ మాజీ సర్పంచ్ సుంకె లక్ష్మీ కనకయ్య, సింగిల్ విండో మాజీ చైర్మన్ బైరా శ్రీరాములు, గౌరాయపల్లి మాజీ సర్పంచ్ సిరికొండ సత్యనారాయణ, రాజపేట యువజన కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షులు ఇంజ నరేష్, జనగామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు దిడ్డిగా రమేష్, ఏనుగుల ఓజాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంటర్ ప్రెన్యూర్ షిప్ పై అవగాహన సదస్సు




**సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 29:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నర్సింహ స్వామి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఎంటర్ ప్రెన్యూర్ షిప్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రెండు రోజుల శిక్షణా సదస్సులో భాగంగా గురువారం జరిగిన ప్రారంభ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. స్కిల్ ఇండియా వారి సహకారంతో సఫల్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాపార అవకాశాలు,మెలకువలు, ఆర్థిక వనరుల సమీకరణ, వ్యాపార నిర్వహణ, ప్రభుత్వ సహకార పథకాలపై కల్పించిన అవగాహనను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రీసోర్స్ పర్సన్ ఎర్ర శివరాజ్ మాట్లాడుతూ సూక్ష్మ , కుటీర, చిన్న పరిశ్రమలు స్థాపించాలనుకునే విద్యార్థులు ప్రభుత్వ సహకారంతో కార్యోన్ముఖులు కావాలని పిలుపునిచ్చారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే క్రమంలో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు,రుణ సౌకర్యాలు,సబ్సిడీలు ఇచ్చి పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పరిశ్రమల స్థాపనలో విద్యార్థులు అంచెలంచెలుగా ఎదిగి, నలుగురికి ఉపాధి అవకాశాలను కల్పించాలని కోరారు. ఈ అవగాహన సదస్సు సమావేశంలో రీసోర్స్ పర్సన్ కొడారి వెంకటేష్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గంజి రమేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్న మంత్రి
- హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన.
- జిల్లా కలెక్టర్
- తేజస్ నంద్ లాల్ పవార్



సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఆగస్టు 29:మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నరని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ తెలిపారు. గురువారం
చింతలపాలెం, మఠంపల్లి మండలాలలో రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం పలు. ఆబివృద్ధి కార్యక్రమ ఏర్పాట్లను కలెక్టర్ గురువారం పరిశీలించారు.చింతలపాలెం మండలకేంద్రంలో తహసీల్దార్, పోలీస్ స్టేషన్, మండల ప్రజా పరిషత్ కార్యాలయాలు నిర్మించుటకు శంకుస్థాపన ఏర్పాట్లు, అలాగే హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించి, మంత్రి పర్యటనలో ఎలాంటి ఇబ్బందులు జరగకుండా అధికారులకు పలు సూచనలు చేశారు.తదుపరి కిష్టాపురం నుండి
పి ఆర్ సిమెంట్ ఫ్యాక్టరీ వరకు నిర్మించే రోడ్ శంకుస్థాపన ప్రదేశాన్ని పరిశీలించారు.

అనంతరం హుజూర్ నగర్ నుండి మట్టపల్లి వరకు 10 మీటర్ల వెడల్పు తో నిర్మించే రోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమ ఏర్పట్లను మట్టంపల్లి వద్ద జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మఠంపల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరీశిలించారు. మందుల స్టాకు వివరాలను అడిగితేలుసుకున్నారు.సిబ్బంది హాజరు,పనితీరును ఆడిగితేలుసుకోన్నారు.
ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ. శ్రీనివాసులు, తహసీల్దార్లు సురేందర్ రెడ్డి, మంగ,ఆర్ %డ% బి డి. ఈ. రమేష్, ఎ.ఈ. సతీష్,ఎం పి డి ఓ భూపాల్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వాసుదేవరావు,ఆర్ ఐ జానీ పాషా,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ ఈఓ,ఎంఈఓ ప్రమోషన్లు ఇవ్వాలి...

- తపస్ జిల్లా అధ్యక్షులు అమరేందర్ రెడ్డి



పెబ్బేరు ఆగస్టు29 (సి కే న్యూస్) తపస్ పెబ్బేరు శ్రీరంగాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తపస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గురువారం పెబ్బేరు శ్రీరంగాపూర్ ఉమ్మడి మండలంలోని వివిధ ఉన్నత ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.తపస్ జిల్లా అధ్యక్షులు అమరేందర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్,జిల్లా సాంస్కృతిక కన్వీనర్ సుదర్శన్,జిల్లా మీడియా కన్వీనర్ శశివర్ధన్, జిల్లా టెక్నికల్ కన్వీనర్ మల్లేష్,మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రభాకర్ సతీష్ కుమార్,మండల కార్యదర్శి సురేందర్ సురేష్ తదితర తపస్ ఉపాధ్యాయ బృందం... పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం ఏకీకృత సర్వీస్ రూల్స్ ను క్లియర్ చేసి డిప్యూటీ ఈవో ఎంఈఓ జూనియర్ లెక్చరర్ డైట్ లెక్చరర్ ప్రమోషన్లు ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న 5 డిఏ లతోపాటు పిఆర్సి నీ వెంటనే అమలు చేయాలని కేజీబీవీ ఎస్ ఎస్ ఏ ఉద్యోగులకు ఉద్యోగ భద్రతను కల్పిస్తూ మినిమం టైం స్కేల్ ఇవ్వాలని బి ఈ డి చేసిన ఎస్ జి టి ఉపాధ్యాయులకు కూడా ప్రాథమిక పాఠశాల హెచ్ఎంగా అవకాశం కల్పించాలని మోడల్ స్కూల్ గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని 317 బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.

## పౌల్ట్రీ ఫారాన్ని ప్రారంభించిన ఆలేరు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట సి కె న్యూస్ ఆగస్టు 29 : యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామంలో దుంబాల విప్లవ రెడ్డి పౌల్ట్రీ ఫారాన్ని గురువారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ,సైదపూర్ గ్రామస్థుల తదితరులు పాల్గొన్నారు.

## నేడే మంత్రి ఉత్తమ్ మఠంపల్లి పర్యటన

- మఠంపల్లి నుండి హుజూర్నగర్ రోడ్డుకు మహర్దశ
- 80 కోట్ల విధులతో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన
- ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదూరి కిషోర్ రెడ్డి



సి కె న్యూస్ ఆగస్టు 29 : నేడే మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మఠంపల్లి విచ్చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఆదూరి కిషోర్ రెడ్డి తెలిపారు. మఠంపల్లి నుండి హుజూర్నగర్ వరకు 80 కోట్ల రూపాయల నిధులతో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం మఠంపల్లి ప్రధాన కోడలిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందర నిర్మిస్తున్న శంకుస్థాపన శిలాపలక ఏర్పాట్లను కిషోర్ రెడ్డి పర్యవేక్షించారు. ఇట్టి కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మఠంపల్లి నుండి హుజూర్నగర్ వరకు రోడ్డుకు మహర్దశ పట్టనున్నదని ఇది అందరూ హర్షించదగ్గ విషయం అని నేడు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మఠంపల్లికి వస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తప్పక కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్లు భాషం వీరబాబు మల్లెబోయిన గోపయ్య మరియు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దగ్గుపాటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సాక్షిగా తల్లాడ కాంగ్రెస్ నాయకుల లొల్లి..



తల్లాడ ఆగష్టు 29 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :కాంగ్రెస్ తల్లాడ మండల నాయకుల తీరు మారడం లేదు. సాక్షాత్తు ఎమ్మెల్యే సాక్షిగా మాటల తూటలు పేల్చుకుంటున్నారు. సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గురువారం తల్లాడలో కల్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన నాయకులు కూడా ఆమె ఎదుటే వాగ్వివాదానికి దిగారు. మండల అధ్యక్షులు చెక్కుల లబ్ధిదారుల పేర్లు చదువుతున్న నేపథ్యంలో మరో కాంగ్రెస్ నాయకుడు కలగజేసుకొని కొంతమంది నాయకులనే పిలుస్తావా.. వేరే ఇక ఎవరూ లేరా అని ఆయనపై విరుచుకుపడ్డారు. అదేవిధంగా మిట్టపల్లి చెందిన మరొక నేత మా గ్రామానికి చెందిన లబ్ధిదారులకు పంపిణీ చేస్తుంటే నన్నెందుకు పిలవటం లేదంటూ ఎమ్మెల్యే ఎదుటే నాయకుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఇది కలుగజేసుకున్న ఎమ్మెల్యే నాయకులకు సర్ది చెప్పారు. ఇక్కడ మీడియా ఉందంటూ హెచ్చరిస్తూనే.. నాయకులందరూ సమన్వయంతో ఉండాలి తప్ప, ప్రజల ముందు ఇలా పలచన కావద్దని హితవు పలికారు.

## కొలనుపాక జైన,సోమేశ్వర దేవాలయం సందర్శించిన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

స్వాగతం పలికిన ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య ,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి.



సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 29:తెలంగాణ రాష్ట్ర గవర్నర్ కి స్వాగతం పలికిన తెలంగాణ ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య,భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,,జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జండగే, డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర.యాదాద్రి భువనగిరి జిల్లా పర్యటనలో భాగంగా గురువారం నాడు ఆలేరు మండలం కొలను పాక గ్రామం లోని చారిత్రాత్మక అతి పురాతనమైన జైన్ మందిర్, శ్రీ సోమేశ్వర దేవాలయాల సందర్శన కోసం జిల్లాకు విచ్చేసిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గారికి పుష్ప గుచ్చాలు అందించి ఘనంగా స్వాఘతం పలికారు.శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకొని,అభిషేక పూజలో పాల్గొన్న రాష్ట్ర గవర్నర్. వేద పండితులు, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో రాష్ట్ర గవర్నర్ కు స్వాగతం పలికారు. తొలుత దేవాలయం ముందు బతుకమ్మలు, బోనాలు,





కోలాటలతో మహిళలు స్వాగతం పలికారు.

## యాదాద్రి కొండపై ఘనంగా ఉట్ల సంబరాలు



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట సీకే న్యూస్ ఆగస్టు 29 : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో గురువారం సాయంత్రం ఉట్టి సంబరాలు నర్వ హించారు. శ్రీ కృష్ణాష్టమి కణ్ణ న్ తీరు నక్ష త్రో త్స వాల్లో భాగం గా ఆలయ తూర్పు రాజ గొపురం ఎదురుగా ఉట్ల మహో త్సవం వైభవంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాస్కరరావు.ఆలయ అధికారులు. సిబ్బంది. స్థానికులుతదితరులు పాల్గొన్నారు.

## మేడి సామ్యేలు తండ్రి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న

కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదూరి కిషోర్ రెడ్డి



సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఆగస్టు 29 మఠంపల్లి మండలం రఘునాధపాలెం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి మేడి సామ్యేలు వారి తండ్రి పెద్దకర్మ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదూరి కిషోర్ రెడ్డి విచ్చేసి వారికి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రావురి విజయభాస్కర్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మాతంగి జోజి జర్నలిస్ట్ మిత్రులు వస్కుల జయరాజ్ మాలోతు రవీందర్ నాయక్ బానోతు పాండు నాయక్ వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు



- జర్నలిస్టుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డితో త్వరలో భేటీ
- తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాసరెడ్డి



సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (ఉన్న రామయ్య) ఆగస్టు 29:తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డుల మంజూరి ప్రక్రియను త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించబోతున్నారని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ పట్టణంలో రహదారి బంగ్లాలో టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వర ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా గత ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐ ఎన్ పి ఆర్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లతో మూడు దఫాలుగా చర్చలు జరిపామని చర్చల్లో భాగంగా ఒక హైపవర్ కమిటీ ఇన్ ఏర్పాటుచేసి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి రూట్ క్లియర్ చేసినట్టు వెల్లడించారు. సెప్టెంబర్ మొదటి వారంలో ముఖ్యమంత్రితో రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు ముఖ్యంగా ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడేషన్ కార్డుల మంజూరి విషయంలో ముఖ్యమంత్రి ప్రకటన చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుత అక్రిడేషన్ కార్డులు రాష్ట్రవ్యాప్తంగా 25వేల పైచిలుకు ఉన్నట్లు తెలిపారు. సెప్టెంబర్ నెలాఖరు వరకు అక్రిడేషన్ కార్డుల కాలపరిమితి ఉన్నందున ఈలోపు నూతన అక్రిడేషన్ల ప్రక్రియ ప్రారంభించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అత్యధిక అక్రిడేషన్లు ఉన్నట్లు తెలిపారు . హైదరాబాద్ జర్నలిస్ట్ సొసైటీ 70 ఎకరాల స్థలం విషయంలో సుప్రీంకోర్టు తీర్పు శుభ పరిణామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పట్ల నిబద్ధతగా ప్రభుత్వం ఉందన్నారు. పట్టణంలోనీ రహదారి బంగ్లాలో ఆయనకు ఘన స్వాగతం పలికి మీడియా అకాడమీ చైర్మన్ హెూదాలో మొట్టమొదటిసారిగా హుజూర్ నగర్ విచ్చేసిన కే శ్రీనివాస్ రెడ్డిని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో పూలమాలలో శాలువాలతో ఆత్మీయ సన్మానం చేశారు.
అనంతరం హుజూర్ నగర్ లో టియు డబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు పెద్ద కుమార్తె కోల ఉదయభాను ఫోటు ఉపేందర్ లకు ఇటీవల వివాహం జరగగా ఆ దంపతులను మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి ఆశీర్వదించారు. ఈ సమావేశంలో ఎన్. నరేందర్ రెడ్డి , బసవోజు శ్రీనివాసచారి, షేక్ జాన్ బాషా, దేవర%శీ% వెంకటరెడ్డి, ఇందిరాల రామకృష్ణ, ఇట్టి మల్ల రామకృష్ణ, కోమరాజు అంజయ్య, షేక్ నాగుల్ మీరా, బాదే రాము, మల్లం వెంకటేశ్వర్లు, ఆత్మూరు వెంకటేష్ శంకర్ రమేష్ బాబు. మీరా భాష.తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడలను ప్రారంభించిన

- ఎంఈఓ శత్రు నాయక్, బ్రదర్ వినోద్ రెడ్డి
- నేడు క్రీడలు గురుకుల పాఠశాల ప్రాంగణంలో



సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఆగస్టు 29 మఠంపల్లి మండల కేంద్రంలోని
మాంట్ ఫోర్ట్ ఉన్నత పాఠశాలలో మఠంపల్లి మండలస్థాయి క్రీడలను ఎంఈఓ ఛత్రునాయక్, బ్రదర్ వినోద్ రెడ్డిలు ప్రారంభించారు. అండర్14,17 లలో బాలురకు కబడ్డీ, వాలీబాల్, కోకో క్రీడలు యందు టోర్నమెంట్ మరియు సెలక్షన్స్ నిర్వహించారు. ఈ యొక్క పోటీలలో సుమారుగా 400 మంది విద్యార్థులు పాల్గొననున్నారని ఇక్కడ సెలెక్ట్ అయిన జట్టు సెప్టెంబర్ 15వ తారీఖున హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో పాల్గొంటారని నియోజకవర్గ మాజీ సెక్రటరీ మన్నెం సీతారామిరెడ్డి తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

